# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


# బాబొచ్చాడు.. సింహంలా!





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

45 ఏళ్లుగా నేను ఏ తప్పూ చేయలేదు. చేయనివ్వలేదు. అదే నిబద్ధతతో కొనసాగుతాను. తెలుగుజాతి ప్రయోజనాల కోసం, యువత భవిత కోసం ఆనాడు హైదరాబాద్ లో నేను వేసిన ఐటీ పునాదులు, వాటి ఫలితాలను గుర్తించిన ఐటీ ప్రొఫెషనల్స్, ఇతరులు సైబర్ టవర్స్ రజతోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషకరం.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER


కార్యకర్తలు, నాయకులను చంద్రబాబు కలవరు: టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు 7

తట్టుకోలేనంత బాధతో.. క్షణం ఒక యుగంలా గడిచింది: భువనేశ్వరి 3

చంద్రబాబుకు బెయిల్‌తో ఆనందోత్సాహాల్లో కార్యకర్తలు 9




# ఎట్టకేలకు... చంద్రబాబు విడుదల!

## నచ్చిన వైద్యసేవలు పొందేందుకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్

రాజకీయ కుట్రతో అక్రమంగా నమోదు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో గత 52 రోజులుగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో నిర్బంధంలో పలు ఇబ్బందులు పడ్డ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎప్పుడు బయటకు వస్తారా అని రాష్ట్రవ్యాప్తంగా ఆత్రుతగా ఎదురుచూసిన నేపథ్యంలో ... నిన్న సాయంత్రం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. దీంతో తెదేపా నాయకులు, శ్రేణులు, అభిమానులు సంతోషభరితులయ్యారు.

- తెదేపా నేతలు, శ్రేణులు, అభిమానుల్లో సంతోషం
- మానవీయ, ఆరోగ్య కారణాల దృష్ట్యా బెయిల్ ఇచ్చిన హైకోర్టు
- మెడికల్ రిపోర్టుల ప్రకారం కంటి ఆపరేషన్ అత్యవసరమన్న న్యాయమూర్తి
- ప్రతి పౌరునికి కోరుకున్న వైద్యం పొందే హక్కుందన్న హైకోర్టు
- ఆరోగ్య భద్రత, జీవన హక్కుని కాపాడటం కోర్టుల ప్రధాన ధర్మం
- ప్రాణం పోతే పూర్వ స్థితి తేలేమన్న న్యాయమూర్తి
- సమాజంలో ప్రముఖుడు, గౌరవప్రదమైన చంద్రబాబు న్యాయవిచారణకు సహకరించరని భావించలేం
- చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వ వాదనతో ఏకీభవించని న్యాయస్థానం
- కంటి ఆపరేషన్ గురించి ప్రభుత్వ వైద్యుడు ఇచ్చిన రెండు నివేదికల్లోని తేడాను ఎత్తిచూపిన న్యాయమూర్తి

2

# ప్రజలు సాధించిన విజయం: భువనేశ్వరి

## అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడి

విజయనగరం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు స్కిల్ డెవలప్ మెంట్ కేసులో మధ్యంతర బెయిల్ లభించటంపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి స్పందించారు. ఇవాళ చంద్రబాబుకు బెయిల్ వచ్చిందంటే ఆయనొక్కరే ఈ పోరాటంలో గెలిచారని కాదు..ఆయన కుటుంబం గెలిచిందని కాదు... ఈ పోరాటంలో ప్రజలు గెలిచారు, మహిళా శక్తి గెలిచింది. వాళ్లందరికీ నా తరఫున, మా కుటుంబం తరఫున పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. నారా భువనేశ్వరి రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వెళ్లి అక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైలు ప్రమాద బాధితులను పరామర్శించారు. ఈ సమయంలో చంద్రబాబును మధ్యంతర బెయిల్ వచ్చిన విషయం తెలిసింది. దీనిపై మీడియాతో మాట్లాడుతూ ఆమె తన స్పందన తెలియజేశారు.

రైలు ప్రమాదంలో గాయపడ్డవారికి పరామర్శ 6



# మీ సంఘీభావంతో నా జీవితం ధన్యమైంది

## 52 రోజులుగా ప్రజలు చూపిన అభిమానానికి చంద్రబాబు ధన్యవాదాలు

- 45 ఏళ్లుగా ఏ తప్పూ చేయలేదు... చేయబోనన్న తెదేపా అధినేత
- పవన్ కల్యాణ్, ఇతర జనసేన నాయకులు, శ్రేణులకు కృతజ్ఞతలు
- ఇన్నాళ్లుగా పోరాటం చేసిన తెదేపా నేతలు, కార్యకర్తలకు అభినందనలు
- సంఘీభావం తెలిపిన ఇతర పార్టీ నాయకులకు ధన్యవాదాలు
- ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న మీడియాకు కూడా కృతజ్ఞతలు



4

# చంద్రబాబును ఇక ఏ శక్తీ ఆపలేదు: అచ్చెన్నాయుడు

పార్టీ జాతీయ కార్యాలయం వద్ద టపాసులు కాల్చి సంబరాలు



2

# నాయకా.. స్వాగతం!

- పోలీసు ఆంక్షలను అధిగమించి జైలువద్దకు వేలాదిగా చేరుకున్న అభిమానులు
- ఉద్విగ్నభరిత వాతావరణంలో జైలునుంచి బయటకు వచ్చిన చంద్రబాబు
- జై బాబు నినాదాలతో హోరెత్తిన జైలు పరిసరాలు
- రోడ్డుమార్గాన ఉండవల్లికి బయలుదేరిన చంద్రబాబు
- దారిలో అడుగడుగునా నీరాజనాలు.. జనసంద్రంగా మారిన జాతీయ రహదారి
- న్యాయస్థానం ఉత్తర్వులకు లోబడి వాహనంలోనుంచే చంద్రబాబు అభివాదం

5



చైతన్యరథం

# ఎట్టకేలకు... చంద్రబాబు విడుదల!

## నచ్చిన వైద్యసేవలు పొందేందుకు నాలుగు వారాల మధ్యంతర బెయిల్



### మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు

హైకోర్ట్ న్యాయమూర్తి తల్లాప్రగడ మల్లిఖార్జునరావు నిన్న చంద్రబాబుకి నాలుగు వారాల మధ్యంతర బెయిల్‌ను మంజూరు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి... చంద్రబాబు వయసు, ఆయనకు ఉన్న దీర్ఘకాలిక ఆరోగ్యసమస్యలు, ఎడమకంటికి సత్వరమే శుక్లం ఆపరేషన్ చేయాల్సిన అవసరాన్ని పరిగణనలోకి తీసుకొని బెయిల్ మంజూరు చేశారు. చంద్రబాబు ఆరోగ్యానికి సంబంధించి పలువురు డాక్టర్లు ఇచ్చిన నివేదికలను తమ తీర్పులో న్యాయమూర్తి ఉదహరించారు. చంద్రబాబు ఆరోగ్యం గురించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి చేసిన వాదనలతో న్యాయస్థానం ఏకీభవించలేదు. చంద్రబాబు ఆరోగ్య తీవ్రతపై ఆయన న్యాయవాదులు చేసిన వాదనలను న్యాయమూర్తి అంగీకరిస్తూ అనుకూలంగా తీర్పునిచ్చారు.

### ప్రతి వ్యక్తి ఆరోగ్య పరిరక్షణే సర్వోత్తమ బాధ్యత

హైకోర్టు న్యాయమూర్తి మల్లిఖార్జునరావు తమ 15 పేజీల తీర్పులో ప్రతి వ్యక్తి ఆరోగ్యం, బాగోగులను పరిరక్షించడమే ప్రధాన ధర్మమని న్యాయస్థానం ప్రగాఢంగా విశ్వసిస్తోందని.. నమోదైన కేసు తీవ్రతకు సంబంధం లేకుండా ఈ ధర్మాన్ని నెరవేర్చాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. కేసు విచారణ దశలో ఒక వ్యక్తిని కస్టడీలో ఉంచడం శిక్షగా భావించరాదని, ప్రతివ్యక్తికి సమగ్రమైన వైద్యసేవలు పొందే హక్కు ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. కస్టడీలో ఉన్న వ్యక్తికి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు..తగిన వైద్యసేవలు అందే విధంగా చేయాలని న్యాయస్థానం బలంగా నమ్ముతోందని ఆయన అన్నారు. ఆరోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్ ఇచ్చేటప్పుడు పరిస్థితి ప్రమాద స్థాయికి చేరేదాకా న్యాయస్థానం వేచి ఉండకూడదంటూ, చంద్రబాబు విషయంలో అత్యవసర కంటి ఆపరేషన్‌కు సంబంధించి ఎటువంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని న్యాయమూర్తి స్పష్టంచేశారు. ఎక్కడ వైద్య సేవలు పొందాలో నిర్ణయిం చుకునే హక్కు రోగికి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసు లోతుపాతుల్లోకి పోకుండా, చంద్రబాబు ఆరోగ్య తీవ్రత,కంటి ఆపరేషన్ సత్వర ఆవశ్యకతల దృష్ట్యా తగు వైద్యం పొందేందుకు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు న్యాయమూర్తి మల్లిఖార్జునరావు వివరించారు.

### పరిగణనలోకి తీసుకున్న వైద్యనివేదికలు

**1. ఎల్.వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నివేదిక**

చంద్రబాబు న్యాయవాదులు కోర్టుకు అందించిన ఎల్.వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నివేదికలో.. చంద్రబాబు ఎడమకంటికి 21-06-23న శుక్లం ఆపరేషన్ జరిగిందని అయితే ఆయన కుడి, ఎడమ కళ్లమధ్య దృష్టి వ్యత్యాసం ఉన్నందున మూడు నెలల్లో కుడికంటికి కూడా ఆపరేషన్ చేయాలి.

ఈ నివేదికను ప్రస్తావిస్తూ.. దీనిప్రకారం కుడి కంటికి ఆపరేషన్ చేయాల్సిన గడువుని 21-06-23 నుండి పరిగణనలోకి తీసుకోవాలని...ప్రభుత్వ లాయర్ అందు నిమిత్తం చెప్పిన 21-10-23 నుంచి కాదని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

**2. డాక్టర్ పీ.నవీన్ చందర్‌రెడ్డి, మెడికల్ డైరెక్టర్ ఏ.ఐ.జీ హాస్పిటల్స్ వారి నివేదిక**

73 సంవత్సరాల చంద్రబాబు చిరకాలంగా మా నుంచి వైద్యసేవలు పొందుతున్నారని.. ఆయనకున్న దీర్ఘకాలిక హృదయ, చర్మ సమస్యల దృష్ట్యా, ఆయనను చల్లటి వాతావరణంలో ఉంచాలని.. లేకుంటే హృదయ సంబంధ సమస్యలు పెరిగే అవకాశం ఉందని... ఇందుకు సంబంధించిన పరీక్షలు, చికిత్సకోసం అవసరమైతే మావద్దకు రావాల్సి ఉంటుందని నివేదికలో పేర్కొన్నారు.

**3. డాక్టర్ బీ.శ్రీనివాసరావు, సివిల్ సర్జన్,రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి వారి నివేదిక**

25-10-2023న ఇచ్చిన నివేదికలో చంద్రబాబు కుడి కంటిలో దృష్టిలోపం ఉందని, ఐ.ఓ.ఎల్ సర్జరీ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, జైలు సూపరింటెండెంట్‌కు నివేదిక ఇచ్చారు.

**4. అదే రోజున జైలు సూపరింటెండెంట్‌కు ఇచ్చిన మరోనివేదికలో చంద్రబాబు కుడికన్ను దృష్టిలోపం అంత తీవ్రమైనది ఏమీకాదని, అత్యవసర చికిత్స చేయాల్సిన అవసరం ఏమీలేదంటూ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.**

ఈ రెండు నివేదికలను పరిశీలించిన న్యాయమూర్తి మల్లిఖార్జునరావు పరస్పర విరుద్ధంగా ఉన్న ఈ రెండు లేఖలకు ఎటువంటి ప్రాధాన్యం ఇవ్వాలో, ఏ విధంగా పరిగణనలోకి తీసుకోవాలో స్పష్టం కాని పరిస్థితి ఉందని ఎత్తిచూపారు.

**5. డాక్టర్ మార్కండేయులుతో కూడిన 5గురు డాక్టర్ల బృందం ఇచ్చిన 5 నివేదికలు**

ఈ నివేదికల్లో చంద్రబాబుకు సమగ్ర రక్తపరీక్షతో పాటు మొత్తం 10రకాల పరీక్షలు చేయాలని, సూచించడం జరిగింది. వీటిద్వారా చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి వెల్లడైంది.

### బెయిల్ కోసం కంటి ఆపరేషన్ సాకుగా చూపలేదు

కోర్టుకు అందించబడిన ఆధారాల దృష్ట్యా చంద్రబాబుకి ఈ సంవత్సరం సెప్టెంబర్లో కుడి కంటి ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ.. కేవలం బెయిల్‌కోసం కంటి ఆపరేషన్‌ను సాకుగా చూపుతున్నారనడం ధర్మం కాదని న్యాయమూర్తి పేర్కొన్నారు. చంద్రబాబు వయసు దృష్ట్యా కొన్ని ఆరోగ్య సమస్యలు రావడం సహజమని.. వాటికి సంబంధించి సమర్పించబడిన నివేదికలను అనుమానించడానికి ఎటువంటి ఆధారాలు లేవని..ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ బీ.శ్రీనివాసరావు ఇచ్చిన రెండో నివేదికలో కూడా కంటి ఆపరేషన్ అవసరం లేదని చెప్పలేదని.. ఇందు కారణంగా ప్రభుత్వం ప్రతిపాదించినట్టు చంద్రబాబు మెడికల్ బోర్డు ముందు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

### ప్రభుత్వవాదనతో ఏకీభవించని హైకోర్టు

చంద్రబాబు సుప్రీంకోర్టులో 17(ఏ) వర్తింపు కోసం వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్‌లో ఉన్నందున అది వచ్చేవరకు మధ్యంతర బెయిల్ అభ్యర్ధనను పరిగణనలోకి తీసుకోరాదని ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన వాదనను న్యాయమూర్తి తిరస్కరించారు. ఆ పిటిషన్ సుప్రీంకోర్టు నుంచి గానీ, హైకోర్ట్ నుంచి గానీ బెయిల్ పొందడానికి ఎటువంటి అడ్డంకి కాదని చంద్రబాబు తరుపున చేసిన వాదనలు సబబుగా ఉన్నాయని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

చంద్రబాబు ఆరోగ్య స్థితి నిలకడగానే ఉందని, అంత తీవ్రమైన పరిస్థితి ఏమీలేదని జైలు ప్రాంగణంలో తగు వైద్యసేవలు అందించబడుతున్నాయి కనుక మధ్యంతర బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని ప్రభుత్వం తరుపున అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. అయితే.. చంద్రబాబుకి అత్యవసరంగా కుడి కంటి ఆపరేషన్ చేయాల్సి ఉందని.. ఆలస్యమైతే తీవ్రమైన దృష్టి సమన్వయలోపం ఏర్పడే ప్రమాదముందని చంద్రబాబు తరుపున్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న మీదట న్యాయమూర్తి చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు.

### గౌరవప్రదమైన వ్యక్తి చంద్రబాబు

చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో విచారణకు సహకరించరని తాము ఏ మాత్రం భావించడం లేదని న్యాయమూర్తి మల్లిఖార్జునరావు స్పష్టం చేశారు. చంద్రబాబుకి ప్రజలతో పటిష్టమైన బంధం ఉందని, ఆయన 14సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసిన, ప్రస్తుతం శాసనసభ సభ్యునిగా ప్రతిపక్ష నాయకునిగా వ్యవహరిస్తున్న గౌరవ ప్రదమైన వ్యక్తి అని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని న్యాయమూర్తి తెలిపారు.

### హైకోర్టు సూచనలు

చంద్రబాబు తాము కోరుకున్న ఆసుపత్రిలో తమ సొంత ఖర్చుతో వైద్యసేవలు పొందవచ్చని న్యాయమూర్తి మల్లిఖార్జునరావు తన తీర్పులో స్పష్టం చేశారు. ఆయన తిరిగి నవంబర్ 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు రాజమహేంద్రవరం జైలుకు వెళ్లాలని, అప్పుడు తాము పొందిన వైద్యసేవలకు సంబంధించిన అన్ని వివరాలను జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని, అప్పటిదాకా ఈ కేసుకు సంబంధించిన ఎవరినీ ప్రభావితం చేయరాదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. లక్షరూపాయల రెండు పూచీకత్తులు ఏసీబీ కోర్టుకు సమర్పించాలని ఆదేశించారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్‌పై విచారణను నవంబర్ 10న హైకోర్టు చేపడుతుంది.

### మధ్యంతర బెయిల్ పరిణామం

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకి మధ్యం తర బెయిల్ మంజూరైనందున, ఇతర ఏ కేసులో కూడా వచ్చేనెల 28వరకు రాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం లేదని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాష్ట్ర సీఐడీ తనపై నమోదు చేసిన ఎఫ్.ఐ.ఆర్‌ను కొట్టి వేయాలని చంద్రబాబు సుప్రీంకోర్టుని ఆశ్రయించిన విషయం తెలిసిందే.అవినీతి నిరోధక సవరణ చట్టం సెక్షన్ 17(ఏ) ప్రకారం,గవర్నర్ అనుమతి లేకుండా తనపై కేసున మోదుచేయడం చట్టవిరుద్ధమంటూ చంద్రబాబు సుప్రీంకోర్టులో వేసిన క్వాష్ పిటిషన్‌పై ఇప్పటికే వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వచ్చే నెల 9లోగా ఈ విషయంపై తమ తీర్పును వెల్లడిస్తామని సంకేతాలిచ్చింది. ఈ తీర్పు చంద్రబాబుకు అనుకూలంగా వస్తే, ఇప్పటివరకు ఆయనపై నమోదు చేయబడిన మొత్తం 5 కేసులు వీగిపోతాయని న్యాయనిపుణుల అభిప్రాయం.

# చంద్రబాబును ఇక ఏశక్తీ ఆపలేదు: అచ్చెన్నాయుడు

## పార్టీ జాతీయ కార్యాలయం వద్ద టపాసులు కాల్చి సంబరాలు



అమరావతి: తెదేపా అధినేత చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరైన నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా అపార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. మంగళగిరిలోని తెదేపా జాతీయకార్యాలయంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు అక్కడికి చేరుకుని బాణసంచా కాల్చారు. చంద్రబాబుపై పెట్టిన ఏ అక్రమ కేసూ నిలబడదని అచ్చెన్నాయుడు అన్నారు. జైలు నుంచి బయటకు చంద్రబాబు కాలుపెట్టిన సమయం నుంచి జగన్ పతనం ప్రారంభమైందని నేతలు హెచ్చరించారు. చంద్రబాబును ఇక ఏశక్తీ ఆపలేదని ధీమా వ్యక్తం చేశారు. అన్ని కేసులూ అక్రమమని త్వరలోనే తేలిపోతుందన్నారు.

### చంద్రబాబుపై మళ్లీ కుట్రలు జరుగుతున్నాయి: ధూళిపాళ్ల

టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్ లభించడం తెలిసిందే. దీనిపై టీడీపీ వర్గాల్లో ఆనందం అంబరాన్నంటుతోంది. పార్టీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఈపరిణామంపై హర్షం వ్యక్తంచేశారు. చంద్రబాబుకు బెయిల్ రావడం పార్టీలోని ప్రతి ఒక్కరికీ సంతోషకరమైన అంశం అని వెల్లడించారు. చంద్రబాబు ప్రజల కోసం, రాష్ట్రం కోసం, ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పనిచేశారని, కానీ ఎన్నికలు వస్తుండడంతో ఆయనపై ఒకదాని తర్వాత ఒకటి అక్రమ కేసులు పెడుతున్నారని మండిపడ్డారు.



చంద్రబాబుపై మళ్లీ కుట్రలు జరుగుతున్నాయని, తాజాగా మద్యం అంశంలో ఏదో జరిగిందంటూ మరో కేసు పెట్టారని ధూళిపాళ్ల వివరించారు.

ఓ కార్పొరేషన్ ఎండీ ప్రభుత్వ విధానాలపై ఫిర్యాదు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోందని, ఇలాంటిది చరిత్రలో ఎక్కడా లేదని అన్నారు. ఓ కమిషనర్ కింద పనిచేసే కార్పొరేషన్ ఎండీ ఎక్సైజ్ పాలసీలపై ఫిర్యాదు చేస్తుండడం చూస్తుంటే, ఇది కావాలని పెట్టిన కేసు అని అర్థమవుతోందని స్పష్టం చేశారు. చంద్రబాబు హయాంలో చేపట్టిన పథకాల్లో కానీ, పాలనా పరమైన నిర్ణయాల్లో కానీ ఒక్క రూపాయి కూడా అవినీతి జరగలేదని ధూళిపాళ్ల పేర్కొన్నారు.

## చంద్రబాబు కోసం కోట్లాది మంది ఎదురు చూస్తున్నారు: పవన్ కల్యాణ్

**బెయిల్ రావడం సంతోషకరమన్న జనసేనాని**

**ఆయన అనుభవం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమని వ్యాఖ్య**



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబుకి బెయిల్ రావడంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... 'తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకి హైకోర్టు ద్వారా మధ్యంతర బెయిల్ లభించడం సంతోషకరం. సంపూర్ణ ఆరోగ్యంతో, ఇనుమడించిన ఉత్సాహంతో ప్రజా సేవకు పునరంకితం కావాలని ఆకాంక్షిస్తున్నాను. ఆయన అనుభవం ఈ రాష్ట్రానికి ఎంతో అవసరం. చంద్రబాబు విడుదల కోసం కోట్లాది మంది ఎదురు చూస్తున్నారు. అందరం ఆయనను స్వాగతిద్దాం' అని ట్వీట్ చేశారు.

## చంద్రబాబుకు బెయిల్ రావడం మంచి పరిణామం: పురంధేశ్వరి

- ఆయన అరెస్ట్‌ను తాము ముందు నుంచీ తప్పుపడుతున్నామని వ్యాఖ్య
- నాణ్యత లేని మద్యాన్ని అమ్ముతోందని ఏపీ ప్రభుత్వంపై మండిపాటు



విజయవాద: స్కిల్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు బెయిల్ రావడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన విధానాన్ని తాము ముందు నుంచి తప్పుపడుతున్నామని... నోటీసులు ఇవ్వకుండా, విచారణ జరపకుండానే ఆయనను అరెస్ట్‌చేశారని విమర్శించారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండానే ఎలా అరెస్ట్ చేస్తారని విమర్శించారు. బాబుకు బెయిల్ రావడం మంచి పరిణామమని చెప్పారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వంపై పురంధేశ్వరి విమర్శలు గుప్పించారు. నాణ్యత లేని మద్యాన్ని అమ్ముతూ, ప్రజల ఆరోగ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం నాశనం చేస్తోందని మండిపడ్డారు. మద్యం అమ్మకాల ద్వారా జేబులు నింపుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని దుయ్యబట్టారు.

# తట్టుకోలేనంత బాధతో.. క్షణం ఒక యుగంలా గడిచింది: భువనేశ్వరి



రాజమహేంద్రవరం: చంద్రబాబు అరెస్టుతో ఈ 53 రోజుల కాలం ఎంతో వేదన అనుభవించామని ఆయన సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. తట్టుకోలేనంత బాధతో క్షణం ఒక యుగంలా గడిచిందన్నారు. అయితే ఈ కష్ట సమయంలో తెలుగు జాతి నుంచి వచ్చిన మద్దతు మాకు ఎంతో ఊరటనిచ్చింది. సత్యం యొక్క బలం ఎంతో చూపించింది.

ఎప్పుడూ బయటకు రాని మహిళలు సైతం, కక్ష సాధింపు రాజకీయాలపై పోరాటంలో, రోడ్డెక్కి చేసిన నిరసనలు, వారు చూపిన తెగువ, మాకు మరింత స్ఫూర్తినిచ్చాయి. నిజం గెలవాలి అనే పోరాటంలో మద్దతుగా నిలిచిన ప్రతి సోదరుడికి, ప్రతి మహిళకు, ప్రతి పౌరుడికి శిరసు వంచి కృతజ్ఞతలు చెపుతున్నా.

నా భర్త అరెస్టుతో 53 రోజులుగా ఇక్కడే బస చేసిన నన్ను మీ ఇంటి బిడ్డలా చూసుకున్న రాజమహేంద్రవరం ప్రజల ఆదరణ, ప్రేమ ఎప్పటికీ మర్చిపోలేను. ఆ దేవుడి దయతో ప్రజలకు, రాష్ట్రానికి మంచి జరగాలి అని కోరుకుంటున్నానని భువనేశ్వరి అన్నారు.

### విజయవాడ బయలుదేరిన లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి

చంద్రబాబు అరెస్టు తరువాత రాజమహేంద్రవరంలోనే ఉన్న ఆయన కుటుంబ సభ్యులు మంగళవారం ఆయన జైలు నుండి విడుదలైన తరువాత విజయవాడ బయలుదేరారు. రాజమహేంద్రవరంలోని విద్యానగర్ క్యాంపు సైట్ నుండి నారా లోకేష్, భువనేశ్వరి, బ్రాహ్మణి విజయవాడ బయలుదేరారు. చంద్రబాబు అరెస్ట్‌తో గత 52 రోజులుగా వీరంతా రాజమహేంద్రవరం క్యాంపు కార్యాలయంలోనే ఉన్న విషయం తెలిసిందే. ఇన్ని రోజులుగా తమకు సహకరించిన స్థానిక ప్రజలకు, క్యాంపు సైట్‌లోని ఇరుగుపొరుగు వారికి ఈ సందర్భంగా భువనేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు. వాలంటీర్లు, భద్రతా సిబ్బందికి ధన్యవాదాలు తెలిపి విజయవాడ బయలుదేరారు.

## మద్యం కేసులో చంద్రబాబుకు ఊరట

- చంద్రబాబును అరెస్ట్ చేయబోమని హైకోర్టుకు తెలిపిన ఏజీ
- నవంబర్ 15న కౌంటర్ దాఖలు చేస్తామన్న ఏజీ
- తదుపరి విచారణను నవంబర్ 21కి వాయిదా వేసిన హైకోర్టు




అమరావతి: స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు మద్యం కేసులో కూడా ఆయనకు హైకోర్టు ఊరటను ఇచ్చింది. ఈ కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ వేశారు. ఈ కేసును హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా, చంద్రబాబును ఈ కేసులో అరెస్ట్ చేయబోమని అడ్వొకేట్ జనరల్ హైకోర్టుకు తెలిపారు. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్ గడువు నవంబర్ 28 వరకు ఉందని, అప్పటివరకు ఇతర కేసుల్లో చంద్రబాబును అరెస్ట్ చేయబోమని తెలిపారు. స్కిల్ కేసులో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను భిన్నంగా వ్యవహరించబోమని చెప్పారు. ఈ సందర్భంగా అడ్వొకేట్ జనరల్ స్టేట్మెంట్‌ను హైకోర్టు రికార్డు చేసింది. తదుపరి విచారణను నవం బర్ 21కి వాయిదా వేసింది. మరోవైపు, మద్యం కేసులో వచ్చే నెల 15న కౌంటర్ దాఖలు చేస్తామని హైకోర్టుకు ఏజీ తెలిపారు.

## సీఐడీ అధికారుల కాల్‌డేటా ఇవ్వాలన్న పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు

విజయవాడ: స్కిల్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టు సమయంలో అక్కడున్న సీఐడీ అధికారుల కాల్‌డేటా రికార్డు కావాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించింది. పిటిషన్‌ను కొట్టివేసింది. చంద్రబాబును అరెస్టు చేసే సమయానికి ముందు సీఐడీ అధికారులు పలువురిని ఫోన్‌ద్వారా సంప్రదించారని, ఆవివరాలు తెలిస్తే అరెస్టులో కీలక విషయాలు బయటపడతాయని ఆయన తరపు న్యాయవాదులు విచారణ సందర్భంగా వాదనలు వినిపించారు.

దర్యాప్తు సమయంలో కేసుకు సంబంధించి అధికారులు..పలువురిని సంప్రదిస్తుంటారని సీఐడీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆ సమయంలో అధికారుల కాల్‌డేటా ఇవ్వడం గోప్యతకు భంగమని, ఆ ప్రభావం విచారణపై పడుతుందని వాదించారు. ఈ కేసులో ఈనెల 27న వాదనలు పూర్తికాగా... ఏసీబీ కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. పిటిషన్‌ను కొట్టివేస్తూ ఇవాళ తీర్పు వెల్లడించింది.

## లలిత కళాతోరణం



హైదరాబాద్‌లో "లలిత కళాతోరణం" నిర్మించి సాంస్కృతిక రంగానికి ప్రోత్సాహాన్ని అందించిన అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

## చంద్రబాబు మధ్యంతర బెయిల్‌కు అదనపు షరతులు

అమరావతి: జగన్ రెడ్డి ప్రభుత్వం, సీఐడీ ఊహించని విధంగా స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో బెయిల్ నిబంధనల్లో షరతుల పేరిట కొత్త ఎత్తులు మొదలెట్టారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చంద్రబాబుకు ఊరట లభించదని గట్టి నమ్మకంతో ఉన్న సీఐడీ.. మధ్యంతర బెయిల్ ఇస్తున్నట్లు హైకోర్టు ప్రకటించిన కొద్ది సేపటికే షరతుల పేరిట మెమో దాఖలు చేసింది. చంద్రబాబు రాజకీయ ర్యాలీలు, ప్రసంగాలు చేయకూడదని మెమోలో కోరారు.

చంద్రబాబు రాజకీయపరమైన కార్యక్రమాల్లో పాల్గొనకుండా, మీడియాతో మాట్లాడకుండా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో, సోషల్ మీడియాలో ఎలాంటి ప్రకటనలు చేయరాదన్న షరతు విధించాలని సీఐడీ అధికారులు మెమోలో పేర్కొన్నారు. మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వొద్దని కూడా ఆదేశించాలని తెలిపారు. నాలుగు వారాల పాటు చంద్రబాబును వైద్య చికిత్సకే పరిమితం చేయాలని స్పష్టం చేశారు.

ఇద్దరు డీఎస్పీలు చంద్రబాబుతోనే ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని సీఐడీ అధికారులు తమ మెమోలో కోరారు. సీఐడీ మెమోపై విచారణ చేపట్టిన హైకోర్టు రాజకీయ ర్యాలీలు చేయొద్దని, స్కిల్ కేసు గురించి మీడియాతో మాట్లాడొద్దని ఆదేశాలు జారీ చేసింది. సీఐడీ మెమోపై కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులను ఆదేశించింది.






# మీ సంఘీభావంతో నా జీవితం ధన్యమైంది

## 52 రోజులుగా ప్రజలు చూపిన అభిమానానికి చంద్రబాబు ధన్యవాదాలు

- **45 ఏళ్లుగా ఏ తప్పూ చేయలేదు... చేయబోనన్న తెదేపా అధినేత**
- **పవన్ కల్యాణ్, ఇతర జనసేన నాయకులు, శ్రేణులకు కృతజ్ఞతలు**
- **ఇన్నాళ్లుగా పోరాటం చేసిన తెదేపా నేతలు, కార్యకర్తలకు అభినందనలు**
- **సంఘీభావం తెలిపిన ఇతర పార్టీ నాయకులకు ధన్యవాదాలు**
- **ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్న మీడియాకు కూడా కృతజ్ఞతలు**

తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానుల జయజయ ధ్వానాలు, కోలాహలం నడుమ రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 52 రోజులు సుదీర్ఘ కాల నిర్బంధం అనంతరం నిన్న సాయంత్రం 4 గంటల 15 నిమిషాలకు బయటకు వచ్చారు. ప్రజల మధ్యకు వస్తూనే జైలువద్ద గుమికూడిన అశేష ప్రజానీకానికి చేతులు జోడించి చిరునవ్వుతో అభివాదం చేశారు.

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, పయ్యావుల కేశవ్, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ మంత్రి కే.ఎస్.జవహర్,పలువురు ఇతర ప్రజాప్రతినిధులు, అగ్రనాయకులు చంద్రబాబుతో ఆత్మీయ కరచాలనం చేశారు.

చంద్రబాబు విడుదలకు ముందు నారా లోకేశ్, బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ ఆయనతో ములాఖత్ అయ్యారు. 52 రోజుల తర్వాత చంద్రబాబు మనవడు దేవాన్ష్ ను చూసి కొంత భావోద్వేగానికి లోనయ్యారు.

జైలు నుంచి బయటకు వచ్చిన అనంతరం చంద్రబాబు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ మన:పూర్వకమైన నమస్కారాలు తెలియచేశారు. కష్టాల్లో ఉన్నప్పుడు 52 రోజులుగా ప్రజలు స్వచ్ఛందంగా ఎక్కడికక్కడ సంఘీభావం తెలుపుతూ పూజలు, ప్రార్థనలు చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ, వారు చూపిన అభిమానం జీవితంలో మరువలేనిదని చంద్రబాబు హృదయాంతరాల నుంచి వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా, పక్క రాష్ట్రాలు.. పలు దేశాల్లో పెల్లుబికిన అభిమానం, అండ



చిరస్మరణీయమన్నారు.

తాను చేపట్టి అమలు చేసిన విధానాలు.. పథకాలతో లబ్ధి పొందిన వారంతా సంఘీభావం తెలపడం అద్వితీయమైనదని, అట్టి గౌరవం అరుదైనదని, దాంతో తన జీవితం ధన్యమైనదని చంద్రబాబు వ్యాఖ్యానిందారు. తాను జైలులో ఉన్నన్ని రోజులూ తన 45 సంవత్సరాల ప్రజాజీవితంలో చేసిన మంచిపనుల్ని ప్రజలు నెమరు వేసుకోవడం తనకెంతో సంతోషాన్ని కలిగించిందని చంద్రబాబు ఉద్వేగభరితంగా చెప్పారు.

ఈ సందర్భంగా తనది ఒకటే హామీ అని.. గత 45 ఏళ్లుగా తాను ఏ తప్పూ చేయలేదని, చేయనివ్వలేదని, అదే నిబద్ధతతో కొనసాగుతానని ప్రజలకు భరోసా ఇచ్చారు. తెలుగుజాతి ప్రయోజనాల కోసం, యువత భవిత కోసం ఆనాడు హైదరాబాద్‌లో తాను వేసిన ఐటీ పునాదులు, వాటి ఫలితాలను గుర్తించిన ఐటీ ప్రొఫెషనల్స్, ఇతరులు సైబర్ టవర్స్ రజతోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషకరమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

తాను జైల్లో ఉన్నన్నాళ్లు, తనకు మద్దతుగా పలు కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. శ్రీకాకుళం నుంచీ కుప్పం వరకు తనకు మద్దతుగా జరిగిన సైకిల్ యాత్రను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు.. ఆ పార్టీ నేతలు, శ్రేణులను కూడా అభినందించారు. తనకు సంఘీభావం తెలిపిన బీజేపీ, కాంగ్రెస్, ఇతర పార్టీల నేతలకు, కార్యకర్తలకు కూడా చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలకు విరుద్ధంగా గళమెత్తుతున్న మీడియాకు కూడా తెదేపా అధినేత కృతజ్ఞతలు తెలిపారు.

# చంద్రబాబుకు పూచీకత్తులు సమర్పించిన బొండా, దేవినేని




విజయవాడ: తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయటంతో అవసరమైన పూచీకత్తులను పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామేశ్వరరావు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సమర్పించారు. మంగళవారం నాడు ఏసీబీ కోర్టు వద్ద బొండా ఉమా మీడియాతో మాట్లాడుతూ... ఏసీబీ కోర్టులో లక్ష రూపాయలకు రెండు షూరిటీలు పెట్టి.. పూచికత్తు ఇచ్చాం. నిబంధనలు పాటిస్తారా అని న్యాయమూర్తి అడిగారు. అన్నింటినీ పాటిస్తామని న్యాయమూర్తికి విన్నవించాం. మెయిల్ ద్వారా రాజమండ్రి జైలుకు బెయిల్ ఆదేశాలు పంపారు. రిలీజ్ ఆర్డర్ కాపీ నేరుగా మాకు ఇచ్చారు. 52 రోజులుగా చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉండి.. నేడు బయటకి వస్తున్నారు. వ్యవస్థలను మేనేజ్‌చేసి చంద్రబాబుపై జగన్ అక్రమ కేసులు పెట్టారు. న్యాయస్థానంలో వీటిపై మా పోరాటం సాగుతుంది. సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్, హైకోర్టులో రెగ్యులర్ బెయిల్ విచారణ సాగుతుంది. సుప్రీంకోర్టులో మాకు అనుకూలంగా తీర్పు ఉంటుందని భావిస్తున్నాం. జగన్ తప్పుడు ఆధారాలతో జ్యుడీషియల్ రిమాండ్ పెట్టించాడు. చంద్రబాబుపై ఒక్క ఆధారం కూడా చూపించలేదు. కేవలం జగన్ కక్షతో రాజకీయ క్రీడలో భాగంగా చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించారు. ప్రివెంటివ్ ఆఫ్ కరెప్షన్ అంటే 43 వేల కోట్ల రూపాయలు దోచుకున్న జగన్‌పై పెట్టాలి. మొదట 370 కోట్లు రూపాయలు తినేసారని మొదలుపెట్టి, చివరకు 27 కోట్లు పార్టీ సభ్యత్వ రుసుమును అవినీతి సొమ్ముగా చూపే స్థాయికి సీఐడీ దిగజారింది. న్యాయం,ధర్మం గెలిచింది..చంద్రబాబు బయటకి వస్తారు. జగన్ పెట్టిన కేసులు, వేధింపులపై ప్రతిచర్య తప్పకుండా ఉంటుంది. న్యాయస్థానాల ద్వారా జగన్‌కు శిక్షలు పడేలా చూస్తాం" అని బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

### బాబు కేసులో న్యాయమే గెలుస్తుంది

ఏసీబీ కోర్టు వద్ద దేవినేని మీడియాతో మాట్లాడుతూ..."జైలు అధికారులకు కోర్టు ఆదేశాలు కూడా అందాయి.కడిగిన ముత్యంలా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బయటకి వస్తారు. బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ యాత్రలో ఉన్న చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారు. వివేకా హత్య కేసులో వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేయడానికి వస్తే సీబీఐని అడ్డుకున్నారు. తల్లి అనారోగ్యం పేరు చెప్పి అవినాష్‌రెడ్డిని కాపాడారు. ఇదే పోలీసులు అవినాష్‌రెడ్డికి అండగా నిలిచారు.చంద్రబాబుపై ఆధారాలులేకుండా కేసులు పెట్టారు. నిన్న కూడా మద్యం కంపెనీలకు అనుమతులంటూ ఒక కేసు పెట్టారు. లక్ష కోట్లను జగన్ మద్యం ద్వారా దోచుకుని తాడేపల్లి ప్యాలెస్‌లో దాచాడు. జగన్ తన అనుయాయులతోనే చంద్రబాబుపై కేసులు పెట్టించాడు. అంగళ్లు వెళ్తే గొడవ చేసి.. తిరిగి వారే చంద్రబాబుపై కేసు పెట్టారు. అసలు రోడ్డే లేని ఇన్నర్ రింగ్ రోడ్డుపై ఒక కేసు పెట్టారు. గౌతంరెడ్డితో ఏపీ ఫైబర్ నెట్ స్కాం అని కేసు పెట్టించారు. ఇలా ఎన్ని కేసులు పెట్టినా న్యాయం గెలుస్తుంది. నిజమే గెలవాలి అని నారా భువనేశ్వరి పెట్టిన కార్యక్రమం ద్వారా నిజమే గెలిచిందని దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు.

# అధినేత కోసం వెల్లువలా వచ్చిన అభిమానులు

## జైలు వద్ద ఉద్విగ్న వాతావరణం

రాజమహేంద్రవరం: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు విడుదల సందర్భంగా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం వద్ద ఉద్విగ్నభరిత వాతావరణం నెలకొంది. 52 రోజులుగా జైలులో ఉన్న చంద్రబాబును చూసేందుకు ఏపీతో పాటు తెలంగాణ నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడంతో కోలాహలంగా మారింది. పోలీసుల బారికేడ్లు తోసుకుని కార్యకర్తలు జైలు వద్దకు దూసుకెళ్లారు. జై చంద్రబాబు అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనారోగ్య కారణాల దృష్ట్యా చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాజమహేంద్రవరం జైలు నుంచి విడుదలవుతున్న తమ అధినేతను చూసేందుకు వేల సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు జైలు వద్దకు వచ్చారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జై తెలుగుదేశం... జై జై చంద్రబాబు' అంటూ కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. చంద్రబాబును చూసేందుకు భారీ స్థాయిలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు పోటెత్తారు. అయితే ఎక్కడికక్కడ టీడీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకునేందుకు యత్నించారు. అయినప్పటికీ పోలీసులను దాటుకుని మరీ సెంట్రల్ జైలు వద్దకు నేతలు, అభిమానులు చేరుకున్నారు. ఈ క్రమంలో సెంట్రల్ జైలు వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఇన్నాళ్లు



రాజమహేంద్రవరం సెంటర్ జైలు గేటు వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీసులు భారీగా కాపలా కాశారు. అయితే ఇప్పుడు చంద్రబాబు కోసం ఒక్కసారిగా ప్రధాన గేటు వద్దకు వేలల్లో తెలుగుదేశం పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు చేరుకున్నారు. దీంతో పోలీసులు చేతులెత్తేసే పరిస్థితి ఏర్పడింది. జైలు ఎదుట నిలబడి జై చంద్రబాబు అంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు.

తెదేపా ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, తెదేపా నేతలు పయ్యావుల కేశవ్, వర్ల రామయ్య, చింతమనేని ప్రభాకర్, కంభపాటి రామ్మోహన్ రావు, టీడీ జనార్ధన్ సహా పలువురు జైలు వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా జైలు బయట ఆంక్షలు విధించడంతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరును అచ్చెన్నాయుడు ఖండించారు.

"ఎప్పుడూలేని ఆంక్షలు విధిస్తున్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడంతో తాడేపల్లిలో ఉన్న జగన్ భయపడుతున్నారు. సంబంధం లేని కేసులో మా అధినేతను 52 రోజులు జైలులో పెట్టారు. ఇప్పుడు బెయిల్ వచ్చి, చంద్రబాబు బయటకు వస్తున్నారని తెలిసిన తర్వాత రాజకీయులు, వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా స్వచ్ఛందంగా తమ నాయకుడిని చూసుకుందామని వస్తే, ఇంత దారుణమైన పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. అడుగడుగునా బారికేడ్లు పెట్టారు. సీనియర్ నేతలైన మాపైనే కఠినమైన ఆంక్షలు పెడుతున్నారు. ఇది ఈ ప్రభుత్వ పతనానికి నాంది. మమ్మల్ని అణచివేయాలని చూస్తే, మీరే ఇబ్బందులు పడతారు" అని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.







# నాయకా.. స్వాగతం!

## పోలీసు ఆంక్షలను అధిగమించి జైలువద్దకు వేలాదిగా చేరుకున్న అభిమానులు



ఉద్విగ్నభరిత, ఉత్సాహపూరిత వాతావరణం, పార్టీ నేతలు, శ్రేణులు, అభిమానుల కోలాహలం మధ్య రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి విడుదలైన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రోడ్డుమార్గం ద్వారా ఉండవల్లిలోని నివాసానికి బయలుదేరారు. ఈ క్షణం కోసం యావత్ తెలుగుదేశం శ్రేణులు, అభిమానులు 52రోజులుగా ఎదురుచూశారు. చంద్రబాబుపై కేసు అక్రమం.. అరెస్టు అంతకుమించి అక్రమం.. అసలు రిమాండే ఉండదనుకున్నారు. రిమాండ్‌కు పంపినా వెంటనే బెయిలు వస్తుందని తెలుగు ప్రజలు భావించారు. కింది కోర్టు కాదంటే హైకోర్టులోనైనా ఉపశమనం లభిస్తుందని ఆశించారు. కానీ.. ఇవేవీ జరగలేదు. ఆయనను స్కిల్ డెవలప్మెంట్ కేసులో సెప్టెంబర్ 9న నంద్యాలలో సీఐడీ అధికారులు అరెస్టుచేశారు.ఆ మరుసటి రోజున ఏసీబీ కోర్టు ఆయనను జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపింది. అప్పటి నుంచి ఆయన రాజమహేంద్రవరం జైల్లోనే ఉన్నారు.చంద్రబాబు అరెస్టు... రిమాండ్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆయన రెండు మూడు రోజుల్లోనే బయటకు వచ్చేస్తారని అందరూ అనుకున్నారు కానీ.. 52రోజులు రాజమండ్రి సెంట్రల్ జైలులోనే చంద్రబాబు ఉండాల్సి వచ్చింది. మంగళవారం జైలు నుంచి చంద్రబాబు విడుదల అయ్యారు. పోలీసుల ఆంక్షలను ఛేదించుకొని వేలాదిగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు.. చంద్రబాబునాయుడును చూడగానే జై బాబు నినాదాలతో కేరింతలు కొట్టారు. 52రోజుల తర్వాత బయటకు వచ్చిన చంద్రబాబునాయుడుపై అభిమానం ఉప్పొంగి జై బాబు నినాదాలతో హోరెత్తించారు. చంద్రబాబు బయటకి రాగానే.. టీడీపీ శ్రేణులు, తెలుగు ప్రజలకు అభివాదం చేస్తూ, తన ట్రేడ్ మార్క్ విక్టరీ సింబల్ చూపించారు. మనవడు దేవాన్ష్‌ను ముద్దాడి కాన్వాయ్ ఎక్కారు. బాబు రాకతో టీడీపీ శ్రేణులు, వీరాభిమానులు, తెలుగు ప్రజల్లో ఎనలేని సంతోషం వచ్చింది.

రాజమండ్రి నుంచి బయలుదేరిన చంద్రబాబు కాన్వాయ్ వేమగిరి, రావులపాలెం, పెరవలి, తణుకు, తాడేపల్లిగూడెం, భీమడోలు, దెందులూరు, ఏలూరు, హనుమాన్ జంక్షన్, గన్నవరం, విజయవాడ మీదుగా ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంది. దారి పొడవునా వేలాదిగా ప్రజలు రోడ్లపైకి వచ్చి సంఘీభావం తెలుపుతున్నా, చంద్రబాబు మాత్రం న్యాయస్థానం ఉత్తర్వులకు లోబడి వ్యవహరించారు. వాహనంలో నుండే అభివాదంతో పలకరిస్తూ జన సందోహం మధ్య ముందుకు సాగారు. కార్యకర్తలు కూడా సంయమనం పాటిస్తూ సహకరించాలని అదే వాహనంలో ఉన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కోరారు. రాజమహేంద్రవరం శివారు వేమగిరిలో వేలాదిగా అభిమానులు జాతీయరహదారిపైకి చేరుకున్నారు. అడుగడుగునా పోలీసు ఆంక్షలను లెక్కచేయకుండా కనీవినీ ఎరుగని రీతిలో చంద్రబాబునాయుడుకు పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజల అపూర్వస్వాగతం పలికారు. జై బాబు..జై తెలుగుదేశం నినాదాలతో చంద్రబాబును స్వాగతించారు.

### జొన్నాడ సెంటర్‌లో..

తూర్పుగోదావరిజిల్లా జొన్నాడ సెంటర్‌లో చంద్రబాబుకు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, జనసేన ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ కృష్ణ అధ్వర్యంలో చంద్రబాబుకు స్వాగతంపలికేందుకు వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చారు. చంద్రబాబు జొన్నాడ సెంటర్‌కు రాగానే పూలవర్షం కురిపించి, బాణాసంచాతో హోరెత్తించారు.

### రావులపాలెంలో..

చంద్రబాబును చూసేందుకు ఎక్కడికక్కడ వేలాదిగా ప్రజలు రోడ్లపైకి రావటంతో రాజమహేంద్రవరం నుంచి రావులపాలెంకు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి 3గంటలకు పైగా సమయం పట్టింది. చంద్రబాబుకు దారిపొడవునా జనం నీరాజనాలు పలికారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు సైతం భారీగా రోడ్లపైకి వచ్చారు.చంద్రబాబునాయుడు చూసేందుకు రావులపాలెంలో రోడ్లకు ఇరువైపులా వేలసంఖ్యలో అభిమానులు, ప్రజలు వేచిచూశారు. కోనసీమ నుంచి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానులతో 5కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది. అమలాపురం, కొత్తపేట, ముమ్మడివరం, గన్నవరం, రాజోలు నియోజకవర్గాల నుంచి వేలసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. గజమాలలు, బాణాసంచా మోతమోగిస్తూ కార్యకర్తలు అభిమానాన్ని చాటుకున్నారు. రావులపాలెంలో అధినేతకు ఘనస్వాగతం పలికిన టీడీపీ సీనియర్ నాయకులు గంటి హరీష్ మాధుర్, రెడ్డి సుబ్రహ్మణ్యం, రెడ్డి అనంతకుమారి, బండారు సత్యానందరావు, అయితాబత్తుల ఆనందరావు, దాట్ల సుబ్బరాజు, గొల్లపల్లి సూర్యారావు, మెట్ల రమణబాబు, దొక్కా నాథబాబు, బోళ్ల వెంకటరమణ తదితరులు ఉన్నారు.

### సిద్ధాంతం సెంటర్‌లో..

రావులపాలెం మీదుగా సిద్ధాంతం సెంటర్‌కు చేరుకున్న చంద్రబాబునాయుడు కాన్వాయ్‌కు ఆచంట,నర్సాపురం నియోజకవర్గాల కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ, నర్సాపురం ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు, ఆచంట పరిశీలకులు బోళ్ల సతీష్ బాబు ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా స్వాగతించారు.

### పెరవలిలో..

సిద్ధాంతం సెంటర్ నుంచి చంద్రబాబునాయుడు కాన్వాయ్ పెరవలిచేరుకోగా మాజీఎమ్మెల్యే బూరుగు పల్లి శేషారావు, ఖండవల్లి వద్ద టీడీపీ సీనియర్ నాయకుడు కుందుల వీరవెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. చంద్రబాబును చూసేందుకు ట్రాక్టర్లు, ద్విచక్రవాహనాలపై కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు.

### తణుకులో చంద్రబాబుకు ఘనస్వాగతం

పశ్చిమగోదావరి జిల్లా తణుకుపట్టణం చేరిన టిడిపి అధినేత చంద్రబాబు కాన్వాయ్‌కి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు ఘనంగా స్వాగతంపలికారు. దారి పొడవునా అభిమానుల తాకిడితో కాన్వాయ్ నెమ్మదిగా సాగింది. రాజమండ్రి నుంచి 40కిలో మీటర్ల దూరానికి 4 గంటలకు పైగా సమయం పట్టింది. తణుకులో ఇన్‌చార్జి అరుమిల్లి రాధాకృష్ణ అధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది.అభిమాననేతను చూసేందుకు తణుకు పరిసర గ్రామాల నుంచి ప్రజలుపెద్దఎత్తున తరలివచ్చారు.

### జాతీయ రహదారి బారులు తీరిన జనం

ఆలంపురం వద్ద తాడేపల్లిగూడెం, గోపాలపురం నియోజకవర్గాల కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. చంద్రబాబు రాకతో జాతీయ రహదారి జనసంద్రంగా మారింది. చంద్రబాబు కోసం జాతీయ రహదారిపై ప్రధాన కూడళ్లవద్ద వేలాది ప్రజలు బారులు తీరారు. తణుకు నుంచి దువ్వమీదుగా అధినేత కాన్వాయ్ ఆలంపురం మీదుగా తాడేపల్లిగూడెం శివార్లకు చేరుకోగానే కార్యకర్తలు బాణాసంచా కాల్చికేరింతలు కొట్టారు. అధినేత ప్రయాణిస్తున్న వాహనంపై పూలవాన కురిపిస్తూ అభిమానాన్ని చాటుకున్నారు.

### ఉంగుటూరులో..

ఏలూరు జిల్లా ఉంగుటూరు చేరుకున్న చంద్రబాబు కాన్వాయ్‌కి ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. తాడేపల్లిగూడెం టీడీపీ ఇంఛార్జి వలవల బాబ్జీ,గోపాలపురం ఇంఛార్జి మద్దిపాటివెంకటరాజు,నెల్లిమర్ల ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు తదితరులు చంద్రబాబుకు స్వాగతం పలి కినవారిలో ఉన్నారు. జయహో చంద్రబాబు, జై తెలుగుదేశం నినాదాలతో ప్రధాన రహదారి హోరెత్తింది.టీడీపీ, జనసేన కార్యకర్తలతో పాటు, సామాన్య ప్రజలుకూడా జాతీయ రహదారిపైకి వేలాదిగా తరలివచ్చారు.

### ఉంగుటూరు టోల్ గేట్ వద్ద ప్రకాశం జిల్లానేతల స్వాగతం

కార్యకర్తలు, అభిమానుల కేరింతల నడుమ చంద్రబాబు కాన్వాయ్ భీమడోలు చేరుకుంది. ఉంగుటూరు టోల్ గేట్ వద్ద చంద్రబాబునాయుడుకు ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవికుమార్, ఏలూరు సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బీఎన్ విజయకుమార్ స్వాగతం పలికారు. భారీ వాహనశ్రేణితో వచ్చిన ప్రకాశంజిల్లా టీడీపీ నేతలు అధి నేతకు సంఘీభావం తెలిపారు. భీమడోలు టోల్ గేట్ వద్ద పోలీసులు ఓవరాక్షన్ చేశారు. చంద్రబాబు కాన్వాయ్‌ని అనుసరిస్తున్న వాహనాలను అడ్డుకునేందుకు యత్నించారు.అయితే కార్యకర్తలు,నాయకులు బారికేడ్లను తోసుకుంటూ అధినేతను అనుసరించారు.

### చంద్రబాబుకు దెందులూరు ప్రజల బ్రహ్మరథం

ఏలూరు శివార్లలోని ఆశ్రమ్ మెడికల్ కళాశాలవద్ద చంద్రబాబునాయుడుకు దెందులూరు,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నేతృత్వంలో కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చారు. ప్రధాన రహదారిపై సెల్ ఫోన్ లైట్లతో చంద్రబాబునాయుడుకు ప్రజలు సంఘీభావం తెలిపారు. చంద్రబాబునాయుడు ప్రయాణిస్తున్న వాహనశ్రేణిని అభిమానులు పూలవర్షంతో ముంచెత్తారు. జై బాబు, జై తెలుగుదేశం అంటూ నినాదాలతో జాతీయ రహదారిపై హోరెత్తించారు.

### కృష్ణాజిల్లాలో పోటెత్తిన జనం

చంద్రబాబు కాన్వాయ్ కృష్ణాజిల్లాకు చేరుకోగా స్వాగతం పలికేందుకు జనం పోటెత్తారు. హనుమాన్ జంక్షన్ సమీపంలోని కలపర్రు టోల్ గేట్ వద్ద జాతీయ రహదారిపైకి వేలాదిగా అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. చంద్రబాబును చూడనీయకపోతే కాన్వాయ్ ని కదలనీయబోమంటూ అడ్డుపడ్డారు. రాత్రి 11.30గంటల ప్రాంతంలోనూ మహిళలు, అభిమానులు జాతీయరహదారిపై చంద్రబాబు కోసం వేచిఉన్నారు. భారీగా తరలివస్తున్న ప్రజలు, అభిమానులు, కార్యకర్తలతో జాతీయరహదారిపై గంటకు 20 కిలోమీటర్లు కూడా కాన్వాయ్ సాగని పరిస్థితి నెలకొంది. వేలాదిగా తరలివస్తున్న ప్రజలను అదుపుచేయలేక పోలీసులు ఆపసోపాలు పడుతున్నారు.











చైతన్యరథం

# రైలు ప్రమాదంలో గాయపడ్డవారికి పరామర్శ

విజయనగరం: విజయనగరం జిల్లా కంటకాపల్లి-అలమండ స్టేషన్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన రైలు ప్రమాదంలో గాయపడి విజయనగరం సర్వజనాసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం భువనేశ్వరి పరామర్శించారు. టీడీపీ నేతలు కళావెంకట్రావు, వంగలపూడి అనిత, తదితరులతో కలిసి ఆసుపత్రికి వెళ్లిన భువనేశ్వరి బాధితులను పరామర్శించి, వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు అందుతున్న వైద్యసేవల గురించి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను కోరారు.



















## రుషికొండపై నిర్మాణాలను పరిశీలించి చర్యలు తీసుకోండి

**కేంద్ర అటవీ పర్యావరణ శాఖ కార్యదర్శికి ఏపీ హైకోర్టు ఆదేశాలు**

అమరావతి: విశాఖలోని రుషికొండ నిర్మాణాలపై హైకోర్టు మంగళవారం కీలక ఆదేశాలు ఇచ్చింది. రుషికొండపై అనుమతికి మించి నిర్మాణాలు ఉన్నాయని, గతంలో హైకోర్టు నియమించిన కమిటీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ నివేదికపై మరోసారి విచారణ చేపట్టాలని కేంద్ర అటవీ పర్యావరణ శాఖ కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. రుషికొండపై ఉన్న నిర్మాణాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. అంతేకాదు, దీనిపై మూడు వారాల్లో నివేదిక ఇవ్వాలని కేంద్ర అటవీ పర్యావరణ శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో తదుపరి విచారణను నవంబరు 28కి వాయిదా వేసింది. రుషికొండపై 9.88 ఎకరాలకు అనుమతి ఇస్తే, 20 ఎకరాల్లో తవ్వకాలు చేపట్టారని అప్పట్లో పిటిషన్లు వేశారు. విచారణ సందర్భంగా అనుమతికి మించి 3 ఎకరాలు ఎక్కువ తవ్వకాలు చేపట్టినట్టు ప్రభుత్వం అంగీకరించింది. అయితే, అంతకంటే ఎక్కువే తవ్వకాలు చేపట్టారని పిటిషనర్ ఆరోపించడంతో, కేంద్ర ప్రభుత్వం సర్వే చేపట్టింది. ఇప్పుడు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో, రుషికొండలో కేంద్రం మరోసారి సర్వే చేపట్టే అవకాశాలున్నాయి.

## పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం సందర్భంగా లోకేష్ శుభాకాంక్షలు

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు, ఆరాధ్యదైవం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం సందర్భంగా ప్రజలకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నానన్నారు.

# చంద్రబాబు ప్రాణాలతో బయటపడ్డారు..

- నూతనోత్తేజంతో ప్రజల మధ్య అడుగు పెట్టాలన్న రఘురాజు
- బాధ పెట్టిన వారిని రాజకీయంగా కడతేర్చాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- కేసులు పెడుతున్న వారంతా రెడ్లేనని మండిపాటు



న్యూఢిల్లీ: టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన తర్వాత వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు స్పందిస్తూ సీఎం జగన్ పై మండిపడ్డారు. జైలు నుంచి చంద్రబాబు ప్రాణాలతో బయటపడ్డారని... మరికొన్ని రోజులు జైల్లో ఉంటే ఆయన ప్రాణాలకు ఈ దుర్మార్గులు హాని కలిగించే వారని అన్నారు. తనపై కూడా ఈ దుర్మార్గమైన ముఖ్యమంత్రి జగన్ 16 నుంచి 18 కేసులు పెట్టించాడని మండిపడ్డారు. తాను విడుదలైన తర్వాత తిరుమల వెంకన్నను దర్శించుకోవాలనుకున్నానని... అయితే, ఆ దేవుడ్ని కూడా తనకు ఈ ముఖ్యమంత్రి దూరం చేశాడని అన్నారు.

చంద్రబాబు విషయంలో న్యాయమూర్తి ద్వారా వెంకటేశ్వరస్వామి న్యాయాన్ని పలికించారని రఘురాజు చెప్పారు. వెంకటేశ్వరస్వామిని చంద్రబాబు దర్శనం చేసుకుని, ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని, నూతనోత్తేజంతో మళ్లీ ప్రజల మధ్య అడుగు పెట్టాలని కోరుకుంటున్నానని అన్నారు. ఆయనను బాధ పెట్టిన అందరినీ రాజకీయంగా కడతేర్చాలని కోరుకుంటున్నానని చెప్పారు. వెంకన్న స్వామిని దర్శనం చేసుకుంటే అంతా మంచే జరుగుతుందని... తాను తిరుమల వెంకన్నను దర్శనం చేసుకోలేక అమెరికాలోని వెంకటేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లానన్నారు. మన దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న వెంకన్న ఆలయాలన్నీ ఇప్పటికీ తిరుగుతూనే ఉన్నానని చెప్పారు. తాను ఏపీలోకి ఇప్పుడు అడుగు పెట్టే పరిస్థితి లేదని అన్నారు.

చంద్రబాబుకు బెయిల్ వస్తుందని ముందే ఊహించే... లిక్కర్ కేసులో ఆయనపై మరో కేసు పెట్టారని మండిపడ్డారు. ఈ నాలుగు వారాల్లో చంద్రబాబును ఏ కేసులో కూడా అరెస్ట్ చేయలేరని చెప్పారు. చంద్రబాబుపై పెట్టిన ఐదు కేసులూ రెడ్డే పెట్టారని విమర్శించారు. కేసులు పెట్టేది కూడా రెడ్డేనని, మధ్యలో కథ నడిపించేంది సజ్జల రామకృష్ణారెడ్డి అని, పైనుంచి నడిపించేది జగన్ రెడ్డి అని అన్నారు. రెడ్లు తప్ప మరెవరూ లేరని... ఈ విషయాన్ని చెప్పడానికి తాను సంకోచించనని చెప్పారు.

# మనవడు దేవాన్ష్‌ను చూసి వెలిగిపోయిన చంద్రబాబు ముఖం!



రాజమహేంద్రవరం: స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్టయిన టీడీపీ అధినేత చంద్రబాబు 52 రోజుల రిమాండ్ తర్వాత మంగళవారం బయటికి వచ్చారు. ఆయనకు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పునిచ్చింది. కోర్టు తీర్పు నేపథ్యంలో, చంద్రబాబు రాజమండ్రి జైలు నుంచి విడుదలయ్యారు. కాగా, చంద్రబాబు విడుదల అవుతున్న విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులు కూడా జైలు వద్దకు వచ్చారు. నందమూరి బాలకృష్ణ, నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్ జైలు గేటు వద్ద చంద్రబాబు కోసం వేచిచూశారు. భారీ జనసందోహం నడుమ నడుచుకుంటూ వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు మనవడు దేవాన్ష్ ను చూసి పట్టలేని ఆనందం వ్యక్తం చేశారు. ఆయనలో వాత్సల్యం కట్టలు తెంచుకుంది. దేవాన్ష్ ను ఎంతో ఆపేక్షతో దగ్గరకు తీసుకుని హత్తుకున్నారు. మనవడి బుగ్గలు చిదుముతూ ముద్దు చేశారు.



## కోర్టు ఆదేశాలతో ఆరోగ్య పరీక్షల నిమిత్తం చంద్రబాబు హైదరాబాద్ వెళ్తున్నారు

**కార్యకర్తలు, నాయకులను కలవరు: టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

అమరావతి, చైతన్యరథం: మధ్యంతర బెయిల్ ద్వారా రాజమహేంద్రవరం జైలు నుంచి బయటకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు కోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్ వెళ్తారని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తెలిపారు.
ఈ కారణంగా అధినేత చంద్రబాబు పార్టీ కార్యకర్తలు, నేతలను కలవడం కుదరదని, ఎవ్వరూ కూడా కలిసేందుకు ప్రయత్నించవద్దని కోరారు. చంద్రబాబును అక్రమంగా 52 రోజుల పాటు అక్రమంగా జైల్లో పెట్టినా పార్టీ నేతలు, కార్యకర్తలంతా మనోధైర్యం కోల్పోకుండా నిరసనలు తెలిపారని, చంద్రబాబు బెయిల్‌పై రావడం తెలుగు ప్రజలందరికీ సంతోషకరమైన విషయమని, ఇదే స్ఫూర్తిని ముందుకు సాగిద్దామని అన్నారు.



# రాజమండ్రిలో అడుగడుగునా పోలీసుల ఆంక్షలు

**అప్రకటిత కర్ఫ్యూ వాతావరణంతో అడ్డంకులు**

రాజమహేంద్రవరం: టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరైన నేపథ్యంలో రాజమండ్రి నగరంలో పోలీసులు అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం కల్పించారు. లోకేష్ క్యాంప్ సైట్, రాజమండ్రి సెంట్రల్ జైలు వైపు మార్గాలన్నీ పోలీసులు బారికేడ్లతో మూసేశారు. పార్టీ శ్రేణులు లోకేష్‌ను కలవకుండా, జైలు పరిసరాలకు రాకుండా భారీగా పోలీసులను మొహరించారు. ఎమ్మెల్యేలు, మాజీమంత్రులను సైతం పోలీసులు జైలు వద్దకు రాకుండా ఆంక్షలు విధించారు. పోలీసుల వ్యవహారశైలిపై రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. దళిత యువకుడ్ని చంపిన డోర్ డెలివరీ చేసిన అనంతబాబుకు బెయిల్ వచ్చిన సమయంలో వైసీపీ శ్రేణులను జైలులోపలకు వరకు అనుమతించి, భారీ ఊరేగింపునకు అనుమతిచ్చిన పోలీసులు ఇప్పుడు మాత్రం రకరకాల ఆంక్షలు విధించారన్నారు. చంద్రబాబు రాక సందర్భంగా అడ్డగోలు ఆంక్షలు విధించడం జగన్ ఓటమి భయానికి నిదర్శనమన్నారు.



పోలీసుల నిర్బంధాలను సైతం ఛేధిస్తూ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున జైలువద్దకు చేరుకున్నారు. చంద్రబాబు కాన్వాయ్‌లో ఒక్క వాహనాన్ని మాత్రమే జైలు మెయిన్ గేటు వద్దకు పోలీసులు అనుమతించారు. జైలు మెయిన్ గేటు వద్దకు తమను అనుమతించాలని మాజీ మంత్రులు అచ్చెన్నాయుడు, ఇతర నేతల పట్టుబట్టినా కుదరదని బయటే నిలిపివేశారు. పోలీసులతో అచ్చెన్నాయుడు, ఇతర మాజీ మంత్రులు వాగ్వివాదానికి దిగారు. మరోవైపు.. అదే సమయంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో చంద్రబాబుతో మాట్లాడి నారా లోకేష్, బ్రాహ్మణి బయటకొచ్చారు. నందమూరి బాలకృష్ణ, ఆయన సతీమణి వసుంధర, లోకేష్ తనయుడు దేవాన్ష్ కూడా సెంట్రల్ జైలు వద్దకు చేరుకున్నారు.

## చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ సంతోషకరం

**ఆ మూడు పార్టీలు ఒక్కటే: సీపీఐ నారాయణ**

న్యూఢిల్లీ: బీజేపీ, బీఆర్ఎస్, వైఎస్సార్సీపీ.. ఈ మూడు పార్టీలు ఒక్కటేనని, అనేక విషయాల్లో మూడు పార్టీలు కుమ్మక్కయ్యాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ అనేక విషయాల్లో బీజేపీ, బీఆర్ఎస్, వైఎస్ఆర్సీపీ కలిసే ఉన్నాయని, అన్ని విషయాల్లో మూడు పార్టీలకు అవగాహన ఉందన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడం సంతోషమన్నారు. అనారోగ్య కారణాలతో నాలుగు వారాలు బెయిల్ ఇవ్వడం మంచి దేనన్నారు. కేసుల మీద కేసులు పెట్టి చంద్రబాబుపై కక్ష తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నారని జగన్ ప్రభుత్వంపై మండిపడ్డారు. జైల్లో ఉండాల్సిన వాళ్లు బయట ఉన్నారని.. బయట ఉండాల్సిన వారు జైల్లో ఉన్నారని అన్నారు. లిక్కర్ కేసులో జైల్లో ఉండాల్సిన వాళ్ళు బయట ఉన్నారని, బీజేపీ, బీఆర్ఎస్, వైఎస్సార్సీపీ లిక్కర్ కేసులో కుమ్మక్కయ్యాయని నారాయణ విమర్శించారు. గతంలో మనీష్ సిసోడియా ను అరెస్టు చేసి జైల్లో పెట్టారని.. ఇప్పుడు కేజ్రీవాల్ ను టార్గెట్‌గా చేసి ముందుకు వెళుతున్నారని అన్నారు. చంద్రబాబు తీవ్రమైన నేరాలు చేయలేదని, ఇన్ని రోజులు జైల్లో పెట్టడం సరికాదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ముందు రూ.300 కోట్లు అన్నారు.. ఇప్పుడు రూ.17కోట్లకు వచ్చిందన్నారు. వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడి 13, 14కేసులో ఉండి జైల్లో ఉండాల్సిన వాళ్ళు బయట ఉన్నారని, చంద్రబాబు, కేజ్రీవాల్ పైన రాజకీయ కక్ష సాధింపుతోనే చర్యలు ఉంటున్నాయని నారాయణ వ్యాఖ్యానించారు. తెలంగాణ ఎన్నికల్లో పొత్తులు సీట్ల సర్దుబాటుపై ఏఐసీసీ నాయకత్వం తమతో మాట్లాడిందని, ఏఐసీసీ నేతల సమక్షంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఫోన్ చేశారని నారాయణ తెలిపారు. తాము అడిగిన బెల్లంపల్లికి బదులు చెన్నూరు ఇస్తామని చెప్పారని, అలాగే మల్లికార్జున ఖర్గే ఆఫీస్ నుంచి ఫోన్ చేసి అధికారికంగా కొత్తగూడెం, చెన్నూర్ అని చెప్పారన్నారు.

**సీపీఐ రామకృష్ణ సంఘీభావం**

చంద్రబాబు విడుదలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. జైలునుండి విడుదలైన చంద్రబాబుకు రామకృష్ణ ఫోన్ చేసి మాట్లాడి సంఘీభావం తెలిపారు. ప్రతిగా చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీ హేట్స్ జగన్.. ఎందుకంటే..!

నా ఎస్సీ, నా బీసీ అంటూ చిలకపలుకులు పలుకుతున్న జగన్‌రెడ్డి వాస్తవానికి పేదల గొంతులు కోస్తూ నిజమైన పెత్తందారుడిలా వ్యవహరిస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు దక్కాల్సిన లక్షా 14 వేల కోట్ల రూపాయల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారు. ఈ వర్గాలకు చెందిన 120 పథకాలను రద్దు చేశాడు. పేద వర్గాలు స్వంత కాళ్లపై నిలబడేలా చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్‌రెడ్డి వాళ్ల కాళ్లు విరొగ్గిట్టి కట్లు కట్టించే పని చేస్తున్నాడు. అందుకే ఈ వర్గాల ప్రజలందరూ జగన్‌రెడ్డిని ద్వేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో జగన్‌రెడ్డిని ప్రజలకు ఎందుకు అసహ్యంచుకుంటున్నారనే కారణాలతో టిడిపి ఏపీ హేట్స్ జగన్ అనే పుస్తకాన్ని విడుదల చేసింది.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు నమ్మక ద్రోహం చేస్తున్న జగన్‌రెడ్డి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్‌ప్లాన్ నిధులు రూ.1,14,000 కోట్లు దారిమళ్ళించి సామాజిక న్యాయానికి గొంతు కోశారు.
- 120 సంక్షేమ పథకాలు రద్దు చేశారు.
- 14 లక్షల ఎకరాల అసైన్‌మెంట్ భూముల్ని కాజేస్తున్నారు.
- ఒక లక్ష బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయలేదు.
- విదేశీ విద్య రద్దు చేశారు - పారిశ్రామిక, వ్యాపార రాయితీలు నీరుగార్చారు.
- బీసీ రిజర్వేషన్లు 10% కోత కోసి 16,800 రాజ్యాంగబద్ధ పదవుల్ని రద్దు చేశారు - ఆదరణ పథకం రద్దు చేశారు - కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారు.
- ప్రశ్నించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై వేలాది అక్రమ కేసులు పెట్టారు. వందలాదిమందిని హత్య చేశారు.

**ఇలా నమ్మకద్రోహం చేయడమేకాక దాన్ని కప్పెట్టుకునేందుకు నా ఎస్సీ, నా బీసీ, నా మైనారిటీ.. అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నాడు. పేదలు, పెత్తందార్లు అంటూ జగన్నాటకం ఆడుతున్నాడు. జగన్‌రెడ్డిని మించిన పెత్తందారు ఎవరున్నారు? రూ.3 లక్షల కోట్ల విలువ గల 60 కంపెనీలు, వేలాది ఎకరాలు, 5 ప్యాలెస్‌లు కలిగిన క్రూరమైన పెత్తందారు జగన్‌రెడ్డి.**

## టీడీపీ సంక్షేమ పథకాలు రద్దు - సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్ళింపు

| టీడీపీ సంక్షేమ పథకాల రద్దు | దారి మళ్లించిన సబ్ ప్లాన్ నిధులు |
|---|---|
| అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుకలు, పండుగ కానుకలు, విదేశీ విద్య, నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ లాంటి చంద్రన్న ప్రవేశపెట్టిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారు. | ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు సొంత కాళ్లపై నిలబడే సబ్ ప్లాన్ నిధులను ఈ నాలుగున్నరేళ్లలో రూ.లక్షా 14 వేల కోట్లు దారిమళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశారు. దాన్ని కప్పిపెట్టుకోవడానికి నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ మోసకారి ఉపన్యాసాలు చెబుతున్నాడు. |
| ➢ బీసీ.....................30 పథకాలు | బీసీ...........................రూ.75,760 కోట్లు |
| ➢ ఎస్సీ.....................27 పథకాలు | ఎస్సీ.........................రూ.28,149 కోట్లు |
| ➢ ఎస్టీ.....................29 పథకాలు | ఎస్టీ...........................రూ.5,355 కోట్లు |
| ➢ మైనార్టీ.................11 పథకాలు | మైనార్టీ........................రూ.5,400 కోట్లు |
| ➢ రైతు సంక్షేమం........13 పథకాలు | |
| ➢ మహిళా సంక్షేమం....10 పథకాలు | |
| మొత్తం.........120 పథకాలు | మొత్తం ..............రూ.1,14,664 కోట్లు |

# చంద్రబాబుకు బెయిల్‌తో ఆనందోత్సాహాల్లో కార్యకర్తలు

## రాష్ట్ర వ్యాప్తంగా సంబరాల్లో మునిగిన తెలుగుతమ్ముళ్లు






అమరావతి: కక్ష సాధింపే లక్ష్యంగా తప్పుడు కేసు పెట్టి, అక్రమంగా అరెస్టు చేసినా.. ప్రజల్లో చంద్రబాబుకు ఉన్న ఆదరణను ఏమాత్రం తగ్గించలేరని రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు హెూరెత్తించారు. దాదాపు 52 రోజుల పాటు చంద్రబాబుని జైల్లో నిర్బంధించి ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నించడం తప్ప ఏమీ సాధించలేరని జగన్ రెడ్డిని హెచ్చరించారు. చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు నివ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు భావోద్వేగానికి గురయ్యారు. అన్ని నియోజకవర్గాల్లో గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో కలిసి జనసేన కార్యకర్తలు రోడ్డెక్కి ర్యాలీలు నిర్వహించారు. మిఠాయిలు పంచుతూ, బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. సత్యం, న్యాయం, ధర్మాన్ని నమ్ముకున్న తెలుగుదేశం పార్టీకి అపజయమనేది లేదు.. కుట్రలు కుతంత్రాలను నమ్ముకున్న జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓట్లతో గుండెల్లో గునపాలు దింపబోతున్నారన్నారు. న్యాయానికి సంకెళ్లు వేయాలనుకునే జగన్ రెడ్డి నియంతృత్వాన్ని సమూలంగా పాతిపెట్టి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టుకుంటామని నేతలు ప్రతిన పూనారు. చంద్రబాబు బయటకు రావడంతో దేవాలయాల్లో మొక్కులు తీర్చుకున్నారు. చర్చి, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రూపాయి అవినీతి లేని కేసులో చంద్రబాబును అరెస్టు చేసిన జగన్ రెడ్డి, బెయిల్ మంజూరవుతుందని తెలిసి మళ్లీ అరెస్టు చేసేందుకు మద్యం కంపెనీలకు అనుమతుల్లో అక్రమాలు జరిగాయంటూ కేసు పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు చంద్రబాబు రాజకీయ సభల్లో పాల్గొనకూడదంటూ పిటిషన్లు వేయడం జగన్ రెడ్డి భయానికి నిదర్శనం. చంద్రబాబును ఎన్నికల వరకు జైల్లో బంధించేందుకు చేసిన కుట్ర అని స్పష్టమైందన్నారు. చంద్రబాబును బంధించాలని ప్రయత్నించి భంగపడ్డ జగన్ రెడ్డి.. ఇప్పుడు ఏకంగా సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నాడు. జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నామంటూ నేతలు సవాల్ చేశారు. ఈ సంబరాల్లో పొలిట్‌బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, చింతకాయల అయ్యన్నపాత్రుడు, నిమ్మకాయల చినరాజప్ప, పితాని సత్యనారాయణ, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనందబాబు, కాలవ శ్రీనివాసులు, పార్లమెంట్ అధ్యక్షులు కూన రవికుమార్, కిమిడి నాగార్జున, పల్లా శ్రీనివాసరావు, గన్ని వీరాంజనేయులు, జ్యోతుల నవీన్, తెనాలి శ్రావణ్ కుమార్, జివి ఆంజనేయులు, ఏలూరి సాంబశివరావు, నరసింహా యాదవ్, మల్లెల రాజశేఖర్ గౌడ్, మల్లెల లింగారెడ్డి, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, పి.జి.వి.ఆర్ నాయుడు(గణబాబు), వెగుళ్ళ జోగేశ్వరరావు, ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చియ్య చౌదరి, నిమ్మల రామానాయుడు, గద్దె రామ్మోహన్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు కిడారి శ్రావణ్ కుమార్, కొండ్రు మురళీ, గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, గొల్లపల్లి సూర్యారావు, దేవినేని ఉమా, ప్రత్తిపాటి పుల్లారావు, కన్నా లక్ష్మినారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జులు, రాష్ట్ర, మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

























# దార్శనికుడు చంద్రబాబు జన్మ ధన్యమైంది

హైదరాబాద్‌లో సైబర్ టవర్స్ నిర్మించి 25 ఏళ్ళు అవుతున్న సందర్భంగా,ఐటీ రంగానికి బీజం వేసిన చంద్రబాబుకు కృతజ్ఞత తెలిపేందుకు తెలుగు ప్రొఫెషనల్స్ జీఎంసీ బాలయోగి స్టేడియంలో సీబీఎన్స్ గ్రాటిట్యూడ్ పేరిట నిర్వహించిన కృతజ్ఞత కార్యక్రమం అద్భుతం. అభినందనీయం. నిర్వాహకులు తెలుగు ప్రొఫెషనల్స్‌కి హ్యాట్సాఫ్. చంద్రబాబు చేసిన అద్భుతాలు ప్రపంచానికి మరొక సారి చూపించారు. తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీబీఎన్స్ గ్రాటిట్యూడ్ కాన్సర్ట్‌కు అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందనవచ్చింది. ఐటీ ఉద్యోగులు, అభిమానులు మేము సైతం బాబు కోసం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఐటీ ఉద్యోగులు, చంద్రబాబు అభిమానులతో జీ.ఎం.సి బాలయోగి స్టేడియం కిక్కిరిసిపోయింది. అభిమానులతో గ్యాలరీలు నిండిపోయాయి. చంద్రబాబు నామ స్మరణతో స్టేడియం మార్మోగింది. ఇది చంద్రబాబు దార్శనికతకు ఇచ్చిన అరుదైన గౌరవం.సెల్ ఫోన్ లైట్లు వేసి బాబు సేవలను గుర్తుచేసుకున్నారు ఐటీ ఉద్యోగులు. ఒక మహానాయకుడి పాలనలో పాలసీలతో లబ్ధి పొందిన వర్గాలవారు కృతజ్ఞ తెలిపేందుకు వేలాది మంది తరలి రావడం కన్నా మించిన గౌరవం ఏముంటుంది? గతంలో ఈ విధంగా లబ్ధిపొందిన వారు కృతజ్ఞత తెలిపిన వారు లేరు. చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ అని, తెలుగు జాతి ఉన్నంతవరకు ఆయన చేసిన అభి వృద్ధిని ప్రపంచవ్యాప్తంగా వున్న తెలుగు జాతి మరవదని ఉద్యోగులు, అభిమానులు భావోద్వేగానికి గురిఅయ్యారు. 25 ఏళ్ల క్రితం ముందు చూపుతో ఏర్పాటు చేసిన సైబర్ టవర్స్ నేడు ఐటీ రంగం అభివృద్ధికి ఐకాన్‌గా మారిందని ఐటీ నిపుణులు అన్నారు. తెలుగురాష్ట్రాల్లో ఐటీ రంగం అభివృద్ధికి ఉద్యోగ అవకాశాలు కల్పిం చేందుకు చంద్రబాబు చేపట్టిన కార్యక్రమాలు, తీసుకొన్న నిర్ణయాలు, సాధించిన విజయాలను వీడియోల రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్ రాక్ బ్యాండ్ నిర్వహించిన పాటల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చంద్రబాబు అంటేనే ఒక విజన్ అని, ఫైల్స్ చేత పట్టుకొని కాలి నడకన బిల్ గేట్స్ కలిసి మైక్రోసాఫ్ట్‌ను హైదారాబాద్‌కి తీసుకు వచ్చిన ఘనత చంద్రబాబుదే అని, హైదరాబాద్‌ను గ్లోబల్ మ్యాప్‌లో పెట్టిన ఘనత చంద్రబాబు అని, తన ఆలోచనలను ఆచరణలో పెట్టి రాళ్ళ గుట్టల్లో మహానగరాన్ని సృష్టించిన మహానాయకుడని, చంద్రబాబుని వక్తలు వర్ణిం చారు. చంద్రబాబుకి ఇంతకు మించిన గౌరవం ఏముంటుంది.

చరిత్రలో చారిత్రక అవసరాలు తీర్చే అద్భుత వ్యక్తులు యుగానికి ఒక్కరే వుంటారు. అటువంటి వారిలో చంద్రబాబు ఒకరు.ప్రజా హితానికి సంభంధించి రేపటి ఆలోచన ఏదైనా నిన్ననే స్వప్నించి నేడే అంది పుచ్చుకొనే నాయకుడు, దార్శనికుడు చంద్రబాబు. అటువంటి ఆదరవంతమైన నాయకుడు. సమైక్య రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు వున్న టైములో మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ డిల్లీ వచ్చినప్పుడు ఎంతో శ్రమ పడి 5నిముషాలు అపాయింట్‌మెంట్ తీసుకొన్నారు. అయిదు నిముషాల అపాయింట్ మెంట్ కాస్తా గంట 20 నిముషాలు కొనసాగింది. ఆ మీటింగ్ పుణ్యమే నాడు హైదారాబాద్‌లో మైక్రో సాఫ్ట్,ఆ అపాయింట్ పుణ్యమే నాడు హైటెక్ సిటీ,ఆ మీటింగ్ పుణ్యమే నాడు సైబరాబాద్ నగరం నిర్మాణం. ఆంధ్రప్రదేశ్ రూపురేఖలే మార్చి వేసింది కూడా ఆ అపాయింట్ మెంట్ పుణ్యమే. ఏపీలో ఇన్వెస్ట్‌మెంట్, అండ్ డెవెలప్‌మెంట్ వ్యూహం చంద్ర బాబే, 2014లో అరచేత గుడ్డిగవ్వ అయినా లేకుండా శూన్యం నుండి పరిపాలన ప్రారంభించిన చంద్రబాబు గత ఐదేళ్లు సాధించిన గ్రోత్‌ని, చూపించిన ఫలితాలను ఏ కొలతతో కొలవ గలం? పెట్టుబడుల కోసం ఎక్కడికక్కడ ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసి మిగతా రాష్ట్రాలు కళ్లు తెరిచే లోపే చేతిలో లక్షల కోట్ల పెట్టుబడి ఒప్పందాలతో వాటికి అందనంత దూరంలో అవకాశాలను అందిపుచ్చుకొన్నది ఆంధ్రప్రదేశ్. పెట్టుబడుల ఫలితాల వెనక కునుకులేని కఠోర శ్రమ ఉంది. ఇండియన్స్ మనసు పెట్టి 18గంటలు కూడా కష్టపడతారని తెలుసు. కానీ ఓ స్టేట్‌కి సీఎంగా ఉన్న వ్యక్తి కూడా అంత కంటే ఎక్కువ శ్రమ పడతారని ఊహించలేదంటూ ఏర్ బస్ ఛైర్మన్ ఇచ్చిన కాంప్లిమెంట్ ఒక్కటి చాలు ఏపీలో చంద్రబాబు పనితీరు ఏ స్థాయిలో ఇంప్లిమెంట్ అయిందో చెప్పడానికి. పొరుగు రాష్ట్రాలతో పెట్టుబడుల కోసం పోటీపడి పై చేయి సాధిస్తూ జాతీయ, అంతర్జాతీయ సంస్థల్ని ఆకట్టుకోవడం అంటే మాటల కందని విజయం. అంతటి సంఘర్షణని కూడా సంయమనంతో అత్యంత సమర్థంగా నిర్వహించింది చంద్రబాబు ఒక్కడే. దేశంలో ఏ రాష్ట్రానికీ ఏపీ కున్న సమస్యల్లేవ్. ఏపీకి ఉన్నన్ని లక్ష్యాల్లేవ్. మధ్యప్రదేశ్, యూపీల నుంచి బీహార్, బెంగాల్ దాకా ఏ రాష్ట్ర ముఖ్య మంత్రిపైనా ఇంత ఒత్తిడి లేదు. అంతటి ఎదురీ తతో అన్నిటినీ అధిగమించి ఛాంపియన్‌గా నిలిచారు.

తర్వాత సియంగా చంద్రబాబు అమెరికా పర్యటనలో కూడా అట్లాగే జరిగింది.ఈ విషయం చెప్పింది ఎవరో కాదు.వెంకటేష్ శుక్లా అనే ప్రవాస భారతీయుడు. ఈయనే యాపిల్ సీ.ఒ. జెఫ్ విలియమ్స్‌తో సీయం చంద్రబాబుకి మీటింగ్ ఏర్పాటు చేశారు. చంద్రబాబు పట్టుదల అందరికీ తెలిసిందే కదా. ఎలా అయినా సరే యాపిల్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ తీసుకు రావాలనే పట్టుదలతో వున్నారు చంద్రబాబు.అమెరికా పర్యటనలో జెఫ్ విలియమ్స్‌తో మీటింగ్ ఏర్పాటు అయింది.కానీ చంద్రబాబు ఫ్లైట్ గంట ఆలస్యం అయింది. మీటింగ్ టైముకి చంద్రబాబు రాలేక పోయ్యారు. వెంకటేశ్ శుక్లా చంద్రబాబుని ఎయిర్ పోర్టులో రిసీవ్ చేసుకొని యాపిల్ హెడ్ క్వార్టర్స్ బయలు దేరారు. అప్పటికే టైము అయిపోయిందని, మీటింగ్‌కు జెఫ్ విలియమ్స్ కేవలం 15 నిముషాలు మాత్రమే కేటాయించ గలరని యాపిల్ స్టాఫ్ వెంకటేష్ శుక్లాకి తెలిపారు.ఈ లోపు సీయం చంద్రబాబు జెఫ్ విలియమ్స్ తో మీటింగ్‌లో జాయిన్ అయ్యారు. కానీ 15 నిముషాలు అనుకొన్న మీటింగ్ గంటకు పైగా సాగింది, 15 నిముషాలు చాలు చంద్రబాబుకి అవతలి వారిని ఆకర్షించడానికి. ఇది చంద్ర బాబు సమర్థత అంటే, ఇవి చంద్రబాబు మార్కెటింగ్ స్కిల్స్ అంటే. ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రిగా చంద్రబాబు ఐఎస్ బి మొదలుకొని ఎన్నో సంస్థలను ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లించిన చాతుర్యం చంద్రబాబుది. విభజన అనంతరం ఆయన చాతుర్యం, సమర్థత కియా మోటార్స్‌ని ఆంధ్రప్రదేశ్‌కి రప్పించడంలో కూడా పునరావృతం అయింది, కియా యాజమాన్యంతో చర్చలు జరిపి కరువు జిల్లా అనంతపురంలో ని పెనుగొండలో కార్ల పరిశ్రమ పెట్టేలా ఒప్పిం చారు చంద్రబాబు. కియా మోటార్స్‌ను తమిళనాడులో పెట్టమని ఒప్పించడానికి రెండేళ్లు పడితే దానిని తిరిగి ఆంధ్రప్రదేశ్‌కి మళ్లించ డానికి చంద్రబాబు రెండు గంటల్లో సాధించారని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కన్నన్ రామ స్వామి అన్నారు.

అట్లాగే సహజంగా ప్రధాని సహా ఎవరు విదేశీ పర్యటనలు వెళ్లినా అక్కడి కంపెనీలు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయినా, అది హోటళ్లకే పరిమితమవుతుంటుంది. కానీ ప్రపంచం లో అతి పెద్ద సంస్థ సిస్కో కంపెనీ అధినేత, దానికి భిన్నంగా విదేశీ పర్యటనలో చంద్రబాబు బృందానికి అమెరికాలోని తన నివా సంలో ఆతిథ్యం ఇచ్చారు. సిస్కో సీఈఓ జాన్ చాంబర్స్ అపాయింట్‌మెంట్ విదేశీ ప్రముఖుల కు అరుదుగా లభిస్తుంటుంది. ఆయనతో ఏ సమావేశమైనా, పవర్ పాయింట్ ప్రజంటేషన్ అయినా హొటళ్లకే పరిమితమవుతుంటుంది. అలాంటి జాన్ చాంబర్స్ చంద్రబాబు బృందానికి ఏకంగా తన నివాసంలోనే డిన్నర్ మీటింగ్ ఇవ్వడం ఒక రికార్డుగా చెప్పుకోవాలి. టెక్ వరల్డ్‌లో, జాన్ చాంబర్స్ అంటే ఒక శిఖరం. అలాంటి వ్యక్తి, చంద్రబాబుకి స్వయంగా తన నివాసంలోనే డిన్నర్ మీటింగ్ ఇవ్వడం అంటే చంద్రబాబు మీద ప్రపంచంలోని ప్రముఖుల్లో ఎంత గౌరవం ఉందో అర్థం అవుతుంది. ఇది మనకు తెలిసినంత వరకు ఒక అపురూప ఘట్టం. చంద్రబాబుకు ప్రపంచదేశాల్లో ఉన్న ఇమేజ్‌కి ఇంత కంటే మరేం నిదర్శనం కావాలి.

చంద్రబాబు ముఖ్యమంత్రిగా నవశానికి నవ్యాంధ్రా పరుగులు తీసింది. దక్షిణాదిన ఒక రాష్ట్రానికి బడానగరం సపోర్టు ఉంది. ఇంకో స్టేట్‌కి ట్రాక్ రికార్డు దన్నుంది. ఇలాంటి పరిస్థితుల్లో దక్షిణాదిన పెట్టుబడుల కోసం పోటీ పడాలంటే ఏం చేయాలి? అంతకు మించిన సమర్థత, ఎట్రాక్షన్ ఏదో కావాలి. వీటితో మూడు రాష్ట్రాల్ని దాటి దక్షిణాదిలో పెట్టుబడుల జెండా ఎగరేసింది ఏపీ. ఇండియా అజెండాని డిసైడ్ చేసే దిశగా అడుగులు వేసింది ఏపీ. ఈ రేసులో మిగతా రాష్ట్రాలకీ ఏపీకి ఉన్న తేడా ఒక్కటే చంద్రబాబు. కొత్త రాష్ట్రంలో ఏపీలో పరిస్థితులు కుదురుకోలేదు. ఇటు పాతుకు పోయిన హైద్రాబాద్ తోనూ అటు ప్రపంచస్థాయి సౌకర్యాలున్న కర్ణాటక, తమిళనాడులతోనూ పోటీ అంత సులభం కాదు. ధార్వాడ్, మైసూర్, మంగుళూరు లాంటి ఎకనామిక్ జోన్స్‌తో పోలిస్తే ఏపీ ప్రయాణించాల్సిన దూరం చాలా వుంది. ఆ పరిస్థితుల్లో కొత్తగా పెట్టుబడుల్ని ఆకర్షించడమే కాదు, ఆ రాష్ట్రాల కన్నా ఏపీ ఏ రకంగా మెరుగో నిరూపిస్తూ చాతుర్యం చూపించారు చంద్రబాబు. పక్క రాష్ట్రంలో 2300 కోట్లతో ప్లాంట్ పెట్టేందుకు సిద్ధమైన హీరో సంస్థ ఏపీ వైపు రావడం, కర్ణాటక వైపు చూసిన ఏషియన్ పెయింట్స్ యూనిట్‌ని విశాఖకి రప్పించడం లాంటి కొన్ని ఉదాహరణలు. దేవనహళ్లి లాంటిచోట 10 వేల ఎకరాలతో స్పెషల్ జోన్ కేటాయించినా ఇపుడు సర్వీస్ ఇండస్ట్రీ కర్ణాటకను కాదని క్రమంగా ఏపీ వైపు మొగ్గింది, అనుకూల వాతావరణం, కాస్మోపొలిటన్ కల్చర్, అందుబాటులో స్కిల్డ్ పీపుల్ ఇలా అన్నీ ఉన్నాబెంగళూరు ఆంధ్రప్రదేశ్‌తో పోటీ పడలేక పోతోందా అనిపించింది. తమిళనాడుతో పోటీలోనూ ఏపీ ముందడుగు వేసింది. పెట్టుబడుల్ని ఆకర్షించాలంటే ఎన్ని కోణాల్లో వర్కవుట్ చేయాల్సి ఉంటుందో, ఎలా మెప్పించాలో చెప్పేందుకు ఇంతకుమించి ఎగ్జాంపుల్స్ ఇండియాలో దొరకవు. జాతీయస్థాయిలో కూడా గుజరాత్, మహారాష్ట్ర లాంటి పారిశ్రామిక రాష్ట్రాలకి దీటుగా పావులు కదింపారు చంద్రబాబు. జనరల్ మోటార్స్, కోకాకోలా, బ్లాక్ స్టోన్ లాంటి కంపెనీలు ఏపీకో మరో రాష్ట్రానికో వెళ్లేందుకు మొగ్గు చూపే ముందే మేం ఒప్పందం చేసుకున్నామని మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ ప్రస్తావించడాన్నీ ప్రత్యేకంగా చెప్పుకోవాలి. పారిశ్రామికంగా నిలదొక్కుకున్న రాష్ట్రాలే ఇలా ఉన్నాయంటే. రాజధాని లేని రాష్ట్రం పెట్టుబడులు ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ ఇంతలా ప్రభావం చూపడం అందరికీ ఆశ్చర్యం వేసింది. దానికి కారణం బ్రాండ్ చంద్రబాబు. ఏది ఏమైనా చంద్రబాబును అవినీతి పరుడుగా చిత్రించాలని చూస్తే ఆయన చేసిన అద్భుతాలు బయటకు వచ్చాయి.

## టీడీపీ-జనసేన పొత్తుతో తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనలు



- మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు -

చిలకలూరిపేట చైతన్యరథం: జగన్ తాడేపల్లి ప్యాలెస్‌లో టీడీపీ జనసేన పొత్తు ఇప్పటికే ప్రకంపనలు సృష్టిస్తోందని, ఈ పట్టు సడలనీయొద్దు, ఓటు చీలనీయొద్దని ఇరు పార్టీల శ్రేణులు, నేతలకు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. రాబోతున్న ప్రభంజనం గురించి తెలిసే జగన్, వైసీపీ కుట్రలు అమలు చేస్తున్నాయని, అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన తరుణమన్నారు. మార్చిలో నోటిఫికేషన్ అని ఇప్పటికే ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ఒక్కక్షణం కూడా వృథా చేయకుండా క్షేత్రస్థాయిలో ఇరుపార్టీలు కలిసి పనిచేయాలని సూచించారు. గుంటూరు టీడీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లా టీడీపీ-జనసేన సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు కన్నా లక్ష్మీనారాయణ, నక్కా అనంద్‌బాబు, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఏ షరీఫ్, ముత్తా శశిధర్ తదితర నాయకులు పాల్గొన్నారు. ప్రజల్లోకి వెళ్లేందుకు అనుసరించాల్సిన ఉమ్మడి కార్యాచరణపై ఇరుపార్టీల నేతలు చర్చించారు. ఈ సందర్భంగా రెండు పార్టీల నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. నవంబరు 1వ తేదీ నుంచి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ సూపర్ సిక్స్- జనసేన పార్టీ షణ్ముఖ వ్యూహాలతో సిద్ధం చేసిన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు.

## చంద్రబాబుకు బెయిల్ రూపంలో

# రాష్ట్రానికి ముందే దీపావళి

**- చంద్రబాబుకు మధ్యంతర బెయిల్‌పై హర్షం వ్యక్తం చేసిన ప్రత్తిపాటి**



**చిలకలూరిపేట (చైతన్యరథం) :** చంద్రబాబుకు బెయిల్ రూపంలో రాష్ట్రానికి దీపావళి ముందే వచ్చిందని.. త్వరలోనే ఆయన నిరపరాధనే విషయం కూడా నిరూపణ అవుతుందని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, నిర్భంధాలు, కుట్రలు దాటుకుని చంద్రబాబు బెయిల్‌పై బయటకు రానుండడం రాష్ట్రానికి పండగలాంటి రోజన్నారు. చంద్రబాబు కోసం రాష్ట్ర ప్రజలు చేసిన పూజలు, ప్రార్ధనలు ఫలించాయని అన్నారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. ఎలాంటి తప్పు చేయని చంద్రబాబును కావాలని ఇన్ని రోజులుగా జైల్లోనే ఉంచారని, వైద్యసేవలు అందకుండా చేసి ఆయన ప్రాణాలకు హాని తలపెట్టాలని చూసిన కుట్రల నుంచి బెయిల్ రూపంలో ఎట్టకేలకు ఉపశమనం లభించిందని ప్రత్తిపాటి సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు చేసిన పూజలు ఫలించి చంద్రబాబు జైలు నుంచి బయటకు వస్తున్నారని.. న్యాయం గెలిచిందని అంతా సంతోషిస్తున్నా రని తెలిపారు. చంద్రబాబు ఆరోగ్యం బాగోలేని పరిస్థితుల్లో మధ్యంతర బెయిల్ ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలోనే ఆయనపై మద్యం కేసు పెట్టడం జగన్‌రెడ్డి దుర్మార్గానికి పరాకాష్ట అన్నారు ప్రత్తిపాటి. ఇప్పటివరకూ చంద్రబాబుపై 5 అక్రమ కేసులు మోపారని, అవేవీ చివరకు కోర్టుల్లో నిలిచేవి కావని ఆయన మండిపడ్డారు. ఇవన్నీ చూస్తుంటే బెయిల్ వస్తుంది కాబట్టి బయటకు రాకుండా ఏదొక కేసు పెట్టి మళ్లీ అరెస్టు చేయాలనే దుర్బుద్ధి తప్ప మరొకటి కాదన్నారు. ఈ అరాచక ప్రభుత్వం పోవాలని రాష్ట్రం మొత్తం ఎదురుచూస్తోందని అన్నారు. ఇలాంటి కష్టకాలంలో చంద్రబాబు ఎక్కడా ధైర్యం కోల్పోలేదని.. ఆయనను మానసికంగా దెబ్బతీయడం వైకాపాకు సాధ్యం కూడా కాదని వ్యాఖ్యానించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమన్న ప్రత్తిపాటి జగన్‌రెడ్డి దుర్మార్గపు చర్యల వల్ల చంద్రబాబు చేసిన అభివృద్ధిని దేశం మొత్తం నెమరు వేసుకునే అవకాశం వచ్చిందన్నారు. ఎప్పటికైనా నిజం గెలిచి తీరుతుంది, చంద్రబాబు రాష్ట్రానికి, ప్రజలకు చేసిన మంచే ఆయన్ను గెలిపించి తీరుతుందని ప్రత్తిపాటి విశ్వాసం వ్యక్తం చేశారు.

### త్వరలో చంద్రబాబు క్లీన్‌చిట్‌తో

## చరిత్ర సృష్టించడం ఖాయం

**- తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): "త్వరలో చంద్రబాబు నాయు డు క్లీన్ చీట్ తో చారిత్రాత్మక తీర్పుతో 'నారా చంద్రబాబు నాయుడు VS స్టేట్ ఆఫ్ ఏపీ' పేరుతో చరిత్ర సృష్టించడం ఖాయమని, చెయ్యని తప్పుకు జైలు పాలైన చంద్రబాబు పోరాట స్ఫూర్తి నేటి యువత కు స్ఫూర్తి దాయకమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ తెలిపారు." తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ పైన విడుదల కావటం ఒక ఇంత సంతోషదాయకంఅయినప్పటికీ చెయ్యని తప్పుకు 53 రోజులుగా చంద్రబాబు నాయుడుని జైలు పాలు చేసారని దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టులో త్వరలో చంద్రబాబు నాయుడు క్వాష్ పిటిషన్ కొట్టి వేస్తారని ప్రగాఢం విశ్వాసం వ్యక్తం చేసారు.

కడిగిన ముత్యంలాగా చంద్రబాబు త్వరలో ప్రజాజీవితంలో ఎన్నో విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. సుమారు చంద్రబాబుని 53 రోజులు తర్వాత చూడబోతున్నామని సంతోషంగా ఉందని యువత జీవితాలు బాగుండాలని కోరుకున్న చంద్రబాబు నాయుడుకి జరిగిన అన్యాయాన్ని యావత్ పౌర సమాజానికి తెలియజేస్తామన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ రావడం సంతోషకరం

**- మధ్యంతర బెయిల్ మంజూరు పై సాగునీటి సంఘాల రాష్ట్ర నేత "ఆళ్ళ" హర్షం**



**విజయవాడ (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు మధ్యంత బెయిలు రావడం పట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఈరోజు హైకోర్టులో మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన అనంతరం దీనిపై స్పందించిన "ఆళ్ళ" విజయవాడ రాష్ట్ర సమాఖ్య కార్యాలయం నుండి పూర్తి వివరాలతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణా రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ అక్రమ కేసులతో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును జైలు పాలు చేశారని ఆరోపించారు. ఎఫ్.ఐ.ఆర్ లో పేరు లేకుండా, కేసుపై విచారణ జరపకుండా,కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకుండా చంద్రబాబును స్కిల్ డెవలప్మెంట్ కేసులో సిఐడి అక్రమ అరెస్టుకు పాల్పడిందన్నారు. ఈ కేసులో 53 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న చంద్రబాబుకు బెయిల్ రావడంతో రాష్ట్రానికి కొత్త వెలుగులు వచ్చినట్లుగా ప్రజలు భావిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పై రోజురోజుకు పెరుగుతున్న వ్యతిరేకతతో ముఖ్యమంత్రి జగన్ తీవ్ర కలవరపాటుతో ఈ తరహా దుశ్చర్యల కు పాల్పడుతున్నారని, ఈ విషయంలో రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో చంద్ర బాబుకు మద్దతు పలకటం హర్షణీయం అన్నారు. చంద్ర బాబు జైలు నుండి బయట అడుగుపెట్టిన క్షణం నుంచే జగన్ పతనం ప్రారంభం అవుతుందని, 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో చంద్రబాబు చిన్న తప్పు కూడా చేయలేదని బెయిల్ పై హైకోర్టు తీర్పును రిజర్వ్ చేస్తే రాత్రికి రాత్రే చంద్రబాబుపై మరో అక్రమ లిక్కర్ కేసు పెట్టించిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే నని, వైసిపి కుట్రలు కుతంత్రాలపై విజయానికి ఈ మధ్యంతర బెయిల్ సంకేతమని, న్యాయం గెలిచింది.. జనం గెలిచారు.. చంద్రబాబుకు మద్దతుగా పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు.

## సామాజిక బస్సు యాత్ర కాదు.. వైసీపీ డ్రామా యాత్ర

**- రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారు నాయక్**



**గుంటూరు (చైతన్యరథం):** నాలుగున్నరేళ్లుగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏం ఉద్ధరించారని సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారు. ఏసీ బస్సులో డ్రామా యాత్ర చేస్తూ సామాజిక న్యాయం గురించి మాట్లాడటం హాశ్యాస్పదమని రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారు నాయక్ పేర్కొన్నారు.ఆయన మాట్లాడుతూ.. నిధులు ఇవ్వని కార్పొరేషన్లకు బడుగు బలహీన వర్గాలు, నిధులు ఉండే బోర్డులు, ట్రస్ట్ చైర్మన్లు దాదాపు 804 మంది జగన్ రెడ్డి సొంత వర్గానికి కేటాయించటం సామాజిక న్యాయమా? సంక్షేమం పేరుతో సంక్షోభాన్ని సృష్టించి నిరుపేదల బ్రతుకులను చిన్నాభిన్నం చేయటం సామాజిక న్యాయమా..అని ఆయన ప్రశ్నించారు.

నాలుగున్నరేళ్లలో 119 మంది బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను హత్య చేయడం సామాజిక న్యాయమా? ప్రశ్నించిన వారిపై దాడులు, దౌర్జన్యాలు, పోలీసులతో అక్రమ కేసులు పెట్టించడం సామాజిక న్యాయమా? బడుగు బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగయ్యే 120 పథకాలను జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడం సామాజిక న్యాయమా? రాష్ట్రాన్ని జగన్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నలుగురు సామంత రాజుల చేతిలో పెట్టడం సామాజిక న్యాయమా? గిరిజనుడి నోట్లో మూత్రం పోసి బలవంతంగా త్రాగించి, గిరిజన మహిళను ట్రాక్టర్‌తో తొక్కించి చంపడం సామాజిక న్యాయమా? దళిత యువకుడిని చంపి పార్శిల్ చేసిన అనంతబాబును శిక్షించకుండా జగన్ రెడ్డి పక్కన పెట్టుకొని తిరగడం సామాజిక న్యాయమా? మాస్క్ అడిగినందుకు డా. సుధాకర్ చనిపోయేలా చేయడం సామాజిక న్యాయమా? అక్రమ కేసులో ఇరికించి అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేయడం సామాజిక న్యాయమా? ప్రశ్నించిన బీసీ సోదరులను ఊచకోత కోయడం సామాజిక న్యాయమా? ప్రజలలో ఆదరణ కరువై నేడు సామాజిక బస్సు యాత్ర అంటూ ఏసీ బస్సులో తిరగటం సామాజిక న్యాయం అయిపోతుందా? అని ధారునాయక్ ప్రశ్నించారు.

## చంద్రబాబు విడుదల సంబరాలు



**- జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్**

**కాకినాడ (చైతన్యరథం):** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు విడుదల సందర్భంగా కాకినాడ మున్సిపల్ ఆఫీసు వద్ద గల కల్పన సెంటర్ వద్ద మాజీ మేయర్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ,పసుపు బెలూన్లు ఎగురవేసి, ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేయటమైనది. ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతూ "సత్యమేవ జయతే " సత్యం ఎప్పుడు గెలుస్తుందని సుంకర పావని ఆనందాన్ని వ్యక్తంచేశారు. తాత్కాలిక బెయిల్ తో విడుదల అవుతున్న చంద్రబాబు త్వరలో సుప్రీంకోర్ట్‌లో కేసు స్క్వాష్ చేయ్యటమవుతుందని, జగన్ మోహన్ రెడ్డి చంద్రబాబు పై పెట్టిన అక్రమకేసులు అన్నిటి నుండి కడిగిన ముత్యం లా బైటకు వస్తారని, ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు అందరూ సంబరాలతో పండుగ వాతావరణం కనిపిస్తుందని పావని పేర్కొన్నారు.

## కావలిలో నిజం గెలిచిందంటూ సంబరాలు : మాలేపాటి

**కావలి (చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి బెయిల్ రావడంతో కావలి పట్టణ 18వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శానం హరి ఆధ్వర్యంలో వార్డులోని ఐస్ ఫ్యాక్టరీ సెంటర్, రాము టీ స్టాల్ సెంటర్లలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరయ్యారు.

ముందుగా కేకును కట్ చేసి వచ్చిన పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. భారీ బాణాసంచా కాలుస్తూ.. "జై బాబు జై జై బాబు..", "నిజం గెలిచింది" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ శ్రేణులు అందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చంద్రబాబు విడుదల రాజ్యాంగ విజయం

**- హర్షం వ్యక్తం చేసిన పోలంరెడ్డి దినేష్ రెడ్డి**



కోవూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రుల ఆత్మగౌరవం నారా చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ రావడం మీద హర్షం వ్యక్తం చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి. ప్రపంచ చరిత్రలో ఎక్కడా నియంతల పాలన ప్రజలు ఒప్పుకోలేదు అని నియంతల నియంతృత్వాన్ని ప్రజలే కూలదోస్తారని అంతిమంగా ప్రజాస్వామ్యమే గెలుస్తుంది అని జగన్ లాంటి నియంతల ప్రజలు సమాధానం చెప్పే రోజు దగ్గర్లోనే ఉంది అని తెలిపారు. నేడు బాబుగారి వచ్చిన బెయిలు సంతోషం అని రాబోయే తూర్పులో అన్నీ కేసులు కొట్టేయడం కూడా తథ్యం అని న్యాయం గెలుస్తుంది ప్రజాస్వామ్యం విజయం సాధిస్తుంది అని తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దేశ నలుదిశలా చాటి చెప్పిన వ్యక్తి తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యం అని తెలిపారు.

## చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై సంబరాలు చేసుకున్న టీడీపీ నేతలు



- మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు

గుంటూరు (చైతన్యరథం) : చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడం పట్ల బృందావన్ గార్డెన్స్ లో టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబుపై రోజుకో అక్రమ కేసు నమోదు చేస్తూ జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ, గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు అన్నారు. బాణ సంచా కాల్చి, స్వీట్లు పంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ.. ఎవరెన్ని కుట్రలు చేసినా చివరకు న్యాయమే గెలుస్తుంది. చంద్రబాబుకు బెయిల్ రావడం సంతోషంగా ఉంది. ఎలాంటి ఆధారాలు లేకుండా స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 53 రోజుల పాటు చంద్రబాబును అక్రమంగా నిర్బంధించారన్నారు.మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. బెయిల్ పై హైకోర్టు తీర్పు రిజర్వ్ చేస్తే రాత్రికి రాత్రి మద్యంపై అక్రమ కేసు నమోదు చేయడం జగన్ రెడ్డి రాక్షసత్వానికి నిదర్శనం. ప్రజల్లో చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకే అక్రమ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జంపని అప్పారావు, కుర్రా శంకర్ రావు, నాతాని వెంకటేశ్వరరావు, కాంద్రు సాంబశివ రావు, కాంద్రు వేణుగోపాల రావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బయటకు వచ్చారు..

# ఇక వైసీపీకి ఆట మొదలైంది

- ఆయన రాక కోసం కోట్లాదిమంది ఎదురు చూశారు
- త్వరలో పూర్తిస్థాయిలో బెయిల్ వస్తుంది.. కేసు నుంచి బయటకు వస్తారు
- మాజీ మంత్రి పరిటాల సునీత పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- బాబుకు బెయిల్ రావడం పై అంబరాన్నంటిన సంబరాలు

రాప్తాడు (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడం పై ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. అనంతపురం నగరంలోని మాజీ మంత్రి పరిటాల సునీత ఇంటి వద్ద, రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలోను సంబరాలు అంబరాన్నంటాయి. ఉదయం పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువత తరలివచ్చి అనంతపురంలోని నివాసం వద్ద టపాసులు పేల్చి మిఠాయిలు పంచుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ గారు మధ్యాహ్నం రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంచి ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటు అనంతపురంలోని నివాసంవద్ద చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.

మరోవైపు టపాసులు పేలుస్తూ మిఠాయిలు పంచుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఇన్ని రోజులు చంద్రబాబు అరెస్టుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన వారు ఇకనుంచి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అసలైన ఆట ఇప్పటినుంచి మొదలవుతుందని శ్రీరామ్ అన్నారు.

చంద్రబాబు ఒక్కసారి జనంలోకి వస్తే వైసీపీ పతనం ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి ఇంటా, ప్రతి గడప చంద్రబాబు కోసం ప్రార్థనలు చేశారని ఆయన రాక కోసం వేయికళ్లతో ఎదురు చూశారని



అన్నారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ చేయని తప్పుకు చంద్రబాబును 53 రోజులుగా అక్రమంగా జైల్లో బంధించారని చివరకు ఆయనకు బెయిల్ రావడం పట్ల ప్రపంచంలోని మన వారితో పాటు యావత్ రాష్ట్రం మొత్తం హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రస్తుత ఆయనకు మధ్యంతర బెయిల్ మాత్రమే వచ్చిందని... త్వరలోనే సుప్రీంకోర్టులో కేసు కూడా కొట్టివేసే అవకాశం ఉందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు చంద్రబాబును బయటికి రానివ్వకుండా అడ్డుకున్నారని ఇకనుంచి ఆయనను అడ్డుకోవడం ఎవరి తరం కాదని సునీత అన్నారు. త్వరలోనే ఆయనపై పెట్టిన కేసులన్ని అక్రమమని తేలి కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారన్నారు. గ్రామ గ్రామాన చంద్రబాబు రాకపై హర్షం వ్యక్తం చేస్తున్నారని టపాసులు పేలుస్తూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రజల గుండెల్లో ఇంత చిరస్థాయిగా పేరు సంపాదించుకున్న నేత మరొకరు లేరని పరిటాల సునీత అన్నారు..

## ధర్మవరంలో బైక్ ర్యాలీతో హోరెత్తించిన పరిటాల శ్రీరామ్

- చంద్రబాబుకు బెయిల్ రావడం పై భారీ స్థాయిలో సంబరాలు
- పట్టణ వీధుల్లో రెపరెపలాడిన తెలుగుదేశం పార్టీ జెండా
- ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడకపోతే బుద్ధి చెబుతామన్న శ్రీరామ్

ధర్మవరం (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబుకు బెయిల్ రావడం పై ధర్మవరంలో పరిటాల శ్రీరామ్ బైక్ ర్యాలీతో హోరెత్తించారు. వందలాది మంది టిడిపి శ్రేణులతో తెలుగుదేశం జెండాలు పట్టుకొని పట్టణ వీధుల్లో ద్విచక్ర వాహనాల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ముందుగా పరిటాల శ్రీరామ్ ఇంటి వద్ద నుంచి ఈ బైక్ ర్యాలీ ప్రారంభమైంది. అనంతరం ధర్మవరం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో జై చంద్రబాబు అనే నినాదాలతో బైక్ ర్యాలీని కొనసాగించారు. ఎన్టీఆర్ విగ్రహం వరకు ఈ బైక్ ర్యాలీ కొనసాగింది. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపీ నాయకులంతా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం టపాసులు పేలుస్తూ మిఠాయిలు పంచుతూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏ తప్పు చేయకపోయినా స్కిల్ డెవలప్మెంట్ అంశంలో చంద్రబాబుని 53 రోజుల పాటు జైలులో అక్రమంగా నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రపూరిత రాజకీయాలతో చంద్రబాబుని తాత్కాలికంగా జైలుకు పంపారని, కానీ ఆయన నిజాయితీ ఏంటో తెలుగు ప్రజలందరికీ తెలుసన్నారు. అందుకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా



ఆయన కోసం ఎంతోమంది రోడ్డెక్కారన్నారు. ఇవాళ చిన్న చిన్న గ్రామాల దగ్గర నుంచి మహానగరాల వరకు ప్రతి ఒక్కరూ ఆయన రాక కోసం ఎదురుచూశారని అన్నిచోట్ల ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు.

చంద్రబాబు లాంటి వ్యక్తి మీద ఎంత నమ్మకం పెట్టుకున్నారన్నది ఇప్పుడు మరొకసారి అందరికీ అర్థమైందన్నారు. ఆయన వలన మాత్రమే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నది ప్రతి ఒక్కరు నమ్ముతున్నారని అన్నారు. చంద్రబాబుపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన నాయకులంతా ఇక నుంచి నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. ఆయన ఏ తప్పు చేయలేదన్న విషయం మరికొన్ని రోజుల్లో నిరూపితమవు తుందన్నారు. చంద్రబాబు ఇక జనంలోకి వచ్చారంటే వైసీపీ నాయకులకు రాజకీయంగా పతనం ప్రారంభమైనట్టేనని పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు.

## చంద్రబాబు బెయిల్‌పై ఆనందం : పాతర్ల రమేష్



- టీడీపీ జాతీయ పార్టీ కార్యాలయంలో సంఘీభావ సభ

మంగళగిరి (చైతన్యరథం): చంద్రబాబుకు బెయిల్ రావడంతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎంతో ఆనందంతో సంబరాలు జరిపారు. చంద్రబాబును జగన్ ప్రభుత్వం అన్యాయంగా 53 రోజు జైలులో బంధించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ విమర్శించారు. మంగళవారం అధినేత చంద్రబాబుకు సంఘీభావ సభ జరిగింది. ఈ సభలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, ఆహ్వానం కమిటీ సభ్యులు హసన్ భాషా, తెలుగుదేశం పార్టీ నాయకులు పోల్‌మట్ట ప్రేమ కుమార్, భాస్కర్ రెడ్డి, బి హుస్సేన్ రావు , కె వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో ముందుగానే వచ్చిన దీపావళి పండగ

- న్యాయం గెలిచింది, సత్యమేవ జయతే - టీడీపీ నేత మేడా రామకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): మా నాయకుడు చంద్రబాబు నాయుడుపై అక్రమంగా కేసులు బనాయించి జైల్లో పెట్టి జగన్ మోహన్ రెడ్డి సాధించింది ఏమీ లేదని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ధ్వజమెత్తారు. 74 ఏళ్ల చంద్రబాబుకి అనారోగ్యంతో ఉన్న ఏమార్చే మాటలు తప్పుడు నివేదికలతో కనీసం మధ్యంతర బెయిల్ కూడా రాకుండా చేయాలని వైసిపి పన్నిన కుట్రలు పారలేదని ప్రజలు చంద్రబాబు గారి ఆరోగ్యం బాగుండాలని సంక్షేమం కోసం చేసిన పూజలు ఫలించాయి భగవంతుడు ప్రజల ఆశీస్సులు చంద్రబాబుకి ఎల్లప్పుడూ ఉంటా యన్నారు. చంద్రబాబు నాయుడుకి సంపూర్ణ ఆరోగ్యం కలగాలి. గౌరవ హైకోర్టు ద్వారా మధ్యంతర బెయిల్ లభించడం సంతోషకరం. సంపూర్ణ ఆరోగ్యంతో.. ఇనుమడించిన ఉత్సాహంతో ప్రజా సేవకు పునరంకితం కావాలని మేడా రామకృష్ణ ఆకాంక్షిస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు బయటకు వచ్చేవరకు 52 రోజులు అవిశ్రాంతంగా పోరాటం చేశామని, ఆ పోరాటంలో భాగస్వాములైన ప్రతి కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు అన్నారు.

## నిర్భందం నుండి వస్తోన్న నిండు చంద్రుడికి స్వాగతం..

- టీడీపీ బీసి సెల్ రాష్ట ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు

నెల్లూరు (చైతన్యరథం) : 45 ఏళ్ళ నిజాయితీకి ప్రతిరూపమా...మచ్చలేని నిండు చంద్రుడా స్వాగతం! అంటూ టీడీపీ బీసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆనందం వ్యక్తం చేశారు. నెల్లూరు సిటీ ఓల్డ్ మున్సిపాల్ ఆఫీసు రోడ్డు ధర్మవరం మాట్లాడుతూ.. నిర్బంధం నుంచి వస్తోన్న నిండు చంద్రుడు మా చంద్రబాబును చూస్తుంటే కళ్లలో ఆనంద భాష్పాలు, 52రోజుల నిరసనలు , ఎన్నో పూజలు , నిత్యం బాబు కోసం ప్రజా క్షేత్రంలోనే తిరుగున్నందుకు.. దేవుడు ఈ విధంగా ఈ ఉత్కంఠకి కాస్త ఊపిరిని ఇచ్చిందని అయన అన్నారు. ధర్మవరం సుబ్బారావు నగర టీడీపీ కార్యకర్తలతో కలిసి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మధ్యంతర బెయిల్ పై విడుదల సందర్భంగా ఓల్డ్ మున్సిపాల్ ఆఫీసు రోడ్డులో "వెల్కమ్ సీబీఎన్ సార్" అంటు హర్షధ్వానాలతో పోస్టర్ల ద్వారా హర్షం వ్యక్తపరిచారు. బాణాసంచా కాల్చి , మా బంగారు బాబు వస్తున్నాడు , మచ్చలేని నిండు చంద్రుడు వస్తున్నాడు .. మేము సైతం మా బాబు కోసం అంటు నినాదాలు చేసి, మిఠాయిలు,




శీతల పానీయులు పంచి సంబరాలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కుమార్ కల్వకుంట భాస్కర్, సరోజనమ్మ, పద్మ పవిత్ర, మురళి రెడ్డి, వజ్రావతమ్మ, రెహమాన్, సండూరు శీను, మునిశేఖర్, కోటపాటి రాజ, నమూరు గోపి ,వీరమల్లు చంద్ర ,సుదా ,మునికుమార్ , చిన్న యాదవ్ , బొల్లోల చంద్ర ,, సిద్ధకళాచారి , మన్నార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బెయిల్‌పై కోటంరెడ్డి ఆధ్వర్యంలో

# మిన్నంటిన సంబరాలు

- చంద్రబాబు నాయుడు కటౌట్‌కి 18 గుమ్మడికాయలతో దిష్టి తీశారు



నెల్లూరు (చైతన్యరథం) : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బెయిల్ రావడంతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు మిన్నంటాయి.

చంద్రబాబు నాయుడు కటౌట్‌కి 18 గుమ్మడికాయలతో దిష్టితీసే కార్యక్రమం చేపట్టారు.

చంద్రబాబు నాయుడు కటౌట్‌కి పాలాభిషేకం చేశారు. బాణాసంచా మోతలతో రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం దద్దరిల్లింది. చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ రావడంతో హర్షం వ్యక్తం చేశారు. అధర్మానిది, అరాచకానిది తాత్కాలిక విజయం అయినా, ఎప్పటికి అయినా ఎన్నటికీ అయినా ధర్మానిదేరా తుది విజయం అన్న సూక్తి చంద్రబాబు నాయుడు విషయంతో మరోసారి రుజువైంది. చంద్రబాబు నాయుడుకి కష్టకాలంలో అండగా నిలచిన అన్ని రాజకీయ పార్టీలకు ముఖ్యంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

### చంద్రబాబు బెయిల్ పై తిరుపతిలో సంబరాలు



- సుగుణమ్మ ఆధ్వర్యంలో కథం తొక్కిన తెలుగుతమ్ముళ్లు
- పాలభిషేకం, భాణసంచా కాల్చి వేడుకలు నిర్వహించిన సుగుణమ్మ

తిరుపతి (చైతన్యరథం) : నియోజకవర్గం నందు తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ, జనసేన నాయకులు నియోజకవర్గ ఇంచార్జి సుగుణమ్మ అద్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి మధ్యంతర బెయిల్ ప్రకటించటంతో టీడీపీ శ్రేణులతో ఉత్సాహంగా పాలభిషేకం చేసి బాణసంచ కాల్చి వేడుకలు నిర్వహించారు. తిరుపతి పట్టణం నందు అందరి తల్లి గంగమ్మ తల్లి గుడి వద్ద 54 టెంకాయలు కొట్టారు. అనంతరం ఆ కలియుగ దైవం పదాల చెంత 54 టెంకాయలు కొటారు. తదుపరి మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాదు తూ... నిజం ఎన్నటికైన గెలుస్తుంది స్క్వాష్ పిటిషన్‌లో నారా చంద్ర బాబు నాయుడు ఏ మచ్చలేని చంద్రుడిలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తిరుపతి రాష్ట్ర,జిల్లా, నగర, కార్పొరేటర్, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### పొదిలిలో టీడీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

- మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి



కొనకనమిట్ల (చైతన్యరథం) : మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అధ్యక్షతన పొదిలి పట్టణంలో, పొదిలి మండలం కొనకనమిట్ల మండలాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతు న్నాయని ప్రతి తెలుగుదేశం నాయకుడు కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని ఓటర్ వెరిఫికేషన్లో ప్రతి నాయకుడు అప్రమత్తంగా ఉండాలని రాబోయే నాలుగు నెలలు అత్యంత కీలకమని ప్రతి ఒక్కరు కష్టపడి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో పని చేయించడంకు ఓటర్ వెరిఫికేషన్ కమిటి, ప్రోగ్రాం కమిటీ మరియు మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు ఈ నాలుగు నెలలు అత్యంత అప్రమత్తతో పనిచేయాలని కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు బెయిల్ పై విడుదల సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బాణాసంచా పేల్చి తమ ఆనందం వ్యక్తం చేశారు. అదే విదంగా చంద్రబాబు నాయుడుకి బెయిల్ వచ్చిన సందర్భంగా మార్కాపురం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచి బాణాసంచా కాల్చి తమ ఆనందం వ్యక్తం చేశారు.

### జగ్గయ్యపేటలో చంద్రబాబు బెయిల్‌పై సంబరాలు

- బంగారు కొట్ల సెంటర్ వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ భారీ ర్యాలీ
- నెట్టెం రఘురామ్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి న్యాయస్థానం స్కిల్ కేసులో మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బంగారు కొట్ల సెంటర్ వద్ద నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకూ భారీ ర్యాలీగా వచ్చి అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కమల సెంటర్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి... భారీ స్థాయిలో టపాసులు కాల్చి, స్వీట్స్ పంచిపెట్టి చంద్రబాబు నాయుడు ఫోటోకు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ఎమ్మెల్యే తాతయ్యకి హృదయపూర్వక శుభాకాంక్షలు, దేశవ్యాప్తంగా ఆంధ్ర రాష్ట్రమేకాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగువాళ్లందరూ ఈ క్షణం సంబరాల్లో మునిగి తేలుతున్నారు.

చంద్రబాబు మధ్యాహ్నం 3 గంటలకు జైలు నుంచి బయటకొచ్చారని, అక్కడి నుండి విజయవాడ వరకు లక్షలాదిగా అపూర్వమైన స్వాగతం ఇవ్వటానికి ఏర్పాట్లు చేయటం జరిగింది. అన్ని నియోజకవర్గాల నుండి జాతీయ రహదారులపైకి వస్తు న్నారు. మనందరం హనుమాన్‌జంక్షన్ దాకా వెళ్లి స్వాగతం ఇవ్వాలని పిలుపునిచ్చారు. నేడు జరిగే అపూర్వ స్వాగతం జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చరమగీతం పాడనుందన్నారు. ఈ సంబరాలలో పట్టణ, మండల, నియోజకవర్గ, జిల్లా రాష్ట్రస్థాయిలో వివిధ హెాదాలలో పదవులు ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై సంతోషం

- ఆనందంలో తిరుపతి టీడీపీ శ్రేణులు
- బాణాసంచా పేల్చి సంబరాల మునిగి తేలిన తెలుగు తమ్ముళ్లు

తిరుపతి (చైతన్యరథం): టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హైకోర్టు మధ్యంతర బెయిలు మంజూరు చేయడంతో తెలుగు తమ్ముళ్లలో జోష్ నెలకొంది. ముఖ్యంగా తిరుపతిలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ నగరంలోని తిరుపతి పార్లమెంటు కార్యాలయం సమీపంలో భారీ డిజిటల్ స్క్రీన్ ఏర్పాటుచేసి, రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి చంద్రబాబునాయుడు విడుదలయ్యే దృశ్యాలను ప్రత్యక్షంగా వీక్షించే వెసులుబాటు కల్పించారు. బాబు జైలు నుంచి వెలుపలకు వచ్చిన వెంటనే తిరుపతి పార్లమెంట్ కార్యాలయం ప్రాంగణంలో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఏ తప్పు చేయని నేరానికి తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉండడం శోచనీయ మన్నారు. ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి కుట్ర రాజకీయాల వల్లే చంద్రబాబు నాయుడు జైలు పాలు కావలసి వచ్చింది అని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ఎన్ని కుయుక్తుల పన్నినా చివరకు ధర్మాసనాలు న్యాయాన్ని గెలిపించాయని తెలియజేశారు. దీనికి తోడు చంద్రబాబు జైలు నుంచి బయటకు రావా లని కాంక్షిస్తూ టిడిపి శ్రేణులంతా జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలను వ్యతిరేకిస్తూ ఐక్య పోరాటాలకు పిలుపునిచ్చారని తెలిపారు. అంతేకాకుండా ఎప్పటికప్పుడు వైకాపా సర్కార్ విధానాలను ఎండగట్టారని వివరించారు. ఇక పోతే నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరమ్మ చేపట్టిన నిజం గెలవాలన్న కార్యక్ర మం రాష్ట్రవ్యాప్తంగా ఓ సంచలనాన్ని రేకెత్తించిం దని నరసింహ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, శ్రీవారి కరుణాకటాక్షాలతో తమ అధి నేత చంద్రబాబు నాయుడు బెయిల్ పైకి వచ్చారని, ఇకపై ఆయన ఆరోగ్యంగా ఉంటూ ప్రజాసేవకు అంకితం కావాలని ఆయన కాంక్షిం చారు. నియంత పాలనకు అంతం తప్పదని, రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధం గా ఉన్నారని నరసింహ యాదవ్ హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అలాగే జనసేన నాయకు లు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### పంట నష్టపోయినమెట్ట రైతులు ఆదుకోండి

- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్



కాకినాడ కలెక్టరేట్ (చైతన్యరథం) : జగ్గం పేట నియోజక వర్గం మెట్ట ప్రాంతంలో తీవ్ర వర్షాభావంతో అపారం గా నష్టపోయిన రైతుల ను ఆదుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లాను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మెట్ట రైతులతో కలిసి రైతు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ వర్షాధారంపై ఆధారపడి పంటలు పండించుకునే రైతులకు నేను మూడు పర్యాయాలు శాసనసభ్యుడిగా ఉండగా నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చానని అందులో ముఖ్యంగా పుష్కర ఎత్తిపోతల పథకం అంతర్భాగమైన తాళ్లూరు లిఫ్ట్ పై ఆధారపడి 31 వేల ఎకరాలలో రైతులు వరి నాట్లు వేసుకున్నారని 25 ఎకరాలు సమూలంగా పశువులు కూడా మేలేని స్థితిలో ఎండిపోయిందని అన్నారు. ప్రధానంగా మూడు డిమాండ్లతో కలెక్టర్ గారిని కలవడం జరిగిందని మొదటిగా 30 వేల రూపాయలు ఎకరాకు పెట్టుబడి పెట్టి నష్టపోయిన రైతులకు 50వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని తాళ్లూరు లిఫ్ట్ కు సి ఎస్ ఆర్ నిధులు విడుదల చేసి 16 గ్రామాలకు అనుసంధానంగా ఉన్న చెరువులకు నీళ్లు ఇచ్చి ప్రజల దాహార్తిని పశువుల దాహార్తిని తీర్చాలని మూడో డిమాండ్ గా తాళ్లూరు లిఫ్ట్ కు శాశ్వత పరిష్కారం రూపొందించాలని ఈ ఆయకట్టులో ఉన్న రైతులందరికీ పూర్తిస్థాయిలో నీరంది ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మర్రిపాక గ్రామానికి నీళ్లు లేక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని పురుషోత్తపట్నం ఏలేరు లిఫ్ట్ కు సంబంధించి మర్రిపాక వద్ద వాలు ఒకటి ఉందని ఆ వాలు ద్వారా నీరందించాలని కోరమన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కుంచే తాతాజీ, పాండ్రంగి రాంబాబు, 16 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# మా ఫోన్లను హ్యాక్ చేస్తున్నారు : ప్రతిపక్ష నేతల ఆరోపణలు






**న్యూఢిల్లీ:** కేంద్ర ప్రభుత్వం తమ ఐ ఫోన్‌లను హ్యాక్ చేసేందుకు ప్రయత్నం చేస్తోందని పలువురు ప్రతిపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు యాపిల్ సంస్థ నుంచి తమకు అలర్ట్ మెసేజ్‌లు కూడా వచ్చాయని వారు చెబుతున్నారు. అంతేకాకుండు తమకు వచ్చిన మెసేజ్‌లను వారు సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ మెసేజ్‌లు అందుకున్న వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన శశి థరూర్, శివసేనకు చెందిన ప్రియాంక చతుర్వేది, ఎంఐఎంకు చెందిన అసదుద్దీన్ ఒవైసీ, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాఘవ్ చద్దా, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, కాంగ్రెస్‌కు చెందిన పవన్ ఖేరా ఉన్నారు. వీరంతా తమ ఐ ఫోన్‌లకు వచ్చిన అలర్ట్ మెసేజ్‌లను స్క్రీన్ షాట్ తీసి ఎక్స్ (ట్విట్టర్)లో షేర్ చేశారు. ప్రభుత్వం అధ్వర్యంలో పని చేసే హ్యాకర్లు మీ ఐ ఫోన్‌ను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, మీ ఫోన్‌లోని సున్నితమైన సమాచారంతోపాటు, కమ్యూనికేషన్స్, కెమెరా, మైక్రోఫోన్‌లను వారు యాక్సెస్ చేసే అవకాశం ఉందనేది ఆ మెసేజ్ సారాంశంగా ఉంది. ఈ మెసేజ్ వచ్చిన వారిలో ఒకరైన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా ఎక్స్‌లో స్క్రీన్ షాట్ షేర్ చేయడంతోపాటు ఓ ట్వీట్ కూడా చేశారు. ఆ ట్వీట్‌లో ఇండియా కూటమికి చెందిన నేతల ఫోన్లను హ్యాక్ చేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందిన ఆరోపించారు. తనతోపాటు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాఘవ్ చద్దా, అలాగే సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, కాంగ్రెస్‌కు చెందిన పవన్ ఖేరాకు కూడా అలర్ట్ మెసేజ్‌లు వచ్చినట్టు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా తనకు యాపిల్ నుంచి అలర్ట్ మెసేజ్‌లు వచ్చినట్టు పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తనలాంటి పన్ను చెల్లింపుదారుల వద్ద నిరుపేద అధికారులను బిజీగా ఉంచడం ఆనందంగా ఉందని, అంతకంటే ముఖ్యమైనది ఏమీ లేదని ట్వీట్ చేశారు. ఇతర ఎంపీల మాదిరిగానే థరూర్ కూడా హోంమంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ కార్యాలయాలను ట్యాగ్ చేశారు. ఆరోపించిన హ్యాకింగ్ బిడ్‌పై విచారణకు పిలుపునిచ్చారు. మరో కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా తన ఫోన్‌కు వచ్చిన మెసేజ్ స్క్రీన్‌షాట్‌ను షేర్ చేశారు. "డియర్ మోదీ సర్కార్. మీరు ఎందుకు ఇలా చేస్తున్నారు?" అని రాసుకొచ్చారు. ఈ హ్యాకింగ్ దేశ ప్రజలపై దాడి అని ఆప్ రాజ్యసభ ఎంపీ చద్దా సుదీర్ఘమైన నోటును పోస్ట్ చేశారు. "ప్రతి భారతీయుడు ఆందోళన చెందాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ రోజు నేను, రేపు అది మీరు కావచ్చు" అని పేర్కొన్నారు. అయితే ప్రతిపక్ష నాయకుల ఆరోపణలపై బీజేపీ ఐటీ సెల్ బాస్ అమిత్ మాల్వియా స్పందించారు. కేంద్ర ప్రభుత్వం తమ ఫోన్లను హ్యాక్ చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపణలు చేస్తూ, పలువురు సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పుకొచ్చారు. యాపిల్ నుంచి స్పష్టత వచ్చేవరకు వారు ఎందుకు వేచి చూడలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు.

**రాహుల్ గాంధీ మండిపాటు**

ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం భగ్గుమనడంతో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కేంద్రంపై విరుచుకుపడ్డారు. ఎన్ని ఫోన్లు ట్యాపింగ్ చేయాలనుకుంటే అన్ని ఫోన్లు ట్యాప్ చేయండి.. నా ఫోన్ కూడా తీసుకోండి, భయపడేది లేదు..అని అన్నారు. దేశంలోని పలువురు విపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేశారని, వారికి యాపిల్ సంస్థ నుంచి అలర్ట్ మెసేజ్‌లు కూడా వచ్చాయని అయన అన్నారు. విపక్ష నేతల ఫోన్ల ట్యాపింగ్‌పై రాహుల్ గాంధీ మంగళవారంనాడు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంతో మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. "మీరు ఎన్ని ఫోన్లు హ్యాకింగ్ చేయాలని అనుకుంటారో అన్నీ చేయండి. నా ఫోన్ కూడా తీసుకోండి. నేను భయపడను. ఇది నేరగాళ్ళు, దొంగలు చేసే పని. మా కార్యాలయానికి చెందిన అనేక మందికి ఈ మెసేజ్‌లు వచ్చాయి. కేసీ వేణుగోపాల్, సుప్రియ, పవన్ ఖేరకు కూడా మెసేజ్‌లు వచ్చాయి. వాళ్లు (బీజేపీ) దేశంలోని యువత దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని రాహుల్ అన్నారు.

**ఇది అదానీ సర్కార్**

అదానీ అంశాన్ని రాహుల్ ప్రస్తావిస్తూ, గతంలో ప్రధాని మోదీని నెంబర్ 1గా, అదానీని నెంబర్ 2గా, అమిత్‌షాను నెంబర్ 3గా తాను చెప్పేవాడినని, అయితే అది సరికాదని అన్నారు. అదానీ నెంబర్ 1, మోదీ నెంబర్ 2, అమిత్‌షా నెంబర్ 3 అని, అదానీ తప్పించుకోలేరని, డిస్ట్రాక్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని ఆయన చెప్పారు. ఇది 'అదానీ సర్కార్' అంటూ రాహుల్ అభివర్ణించారు. "ఇది ఆసక్తికరమైన సమస్య. నాదగ్గర కొన్ని ఐడియాలు ఉన్నాయి. టైం వచ్చినప్పుడు అదానీ ప్రభుత్వాన్ని తొలగించి చూపిస్తాం. దేశంలో అదానీ మోనపలైజేషన్ నడుస్తోంది. బీజేపీ ఆర్థిక వ్యవస్థ ఆయనతో నేరుగా ముడిపడిఉంద"ని రాహుల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ముఖేష్ అంబానీకి మూడోసారి ప్రాణహాని బెదిరింపులు

**- రూ.400 కోట్లు ఇవ్వాలని డిమాండ్**



ముంబయి: ప్రముఖ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీకి వారం రోజుల వ్యవధిలో మూడో ప్రాణహాని బెదిరింపు మెయిల్ వచ్చినట్లు అధికారులు సోమవారం తెలిపారు. నిందితులు ఈసారి ఇవ్వాల్సిన మొత్తాన్ని రూ.200 కోట్ల నుంచి రూ.400కు పెంచినట్లు వారు తెలిపారు. నిందితుడు తన మూడవ బెదిరింపు మెయిల్‌లో ఇలా వ్రాశాడు, "ఇప్పుడు, అది 400 కోట్ల రూపాయలు పెరిగింది, పోలీసులు నన్ను ట్రాక్ చేయలేకపోతే, వారు నన్ను అరెస్టు చేయలేరు, అందుకే మిమ్మల్ని (అంబానీ) చంపడానికి మాకు ఇబ్బంది లేదు. మిమ్మల్ని చంపడానికి మా స్నైపర్స్‌లో ఒక్కరు చాలు" అని పేర్కొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్తలలో ఒకరిని బెదిరించడానికి నిందితుడు గతసారి ఉపయోగించిన ఇమెయిల్ ఐడినే ఈసారి ఉపయోగించాడని ఆ వర్గాలు తెలిపాయి. తన రెండవ ఇమెయిల్ బెదిరింపులో నిందితుడు ఇలా వ్రాశాడు - "మీరు మా ఇమెయిల్‌కి ఇప్పుడు ప్రతిస్పందించలేదు 200 కోట్లు లేకపోతే డెత్ వారెంట్ సంతకం చేయబడింది". రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్‌కు అక్టోబర్ 28న ఈ-మెయిల్ ద్వారా రెండోసారి మరణ బెదిరింపు వచ్చింది. రూ.200 కోట్లు చెల్లించకుంటే కాల్చి చంపేస్తానని ఈ-మెయిల్ బెదిరించింది. ఇప్పుడు నాకు రూ. 400 కోట్లు కావాలి, రూ. 20 0కోట్లు కాదు' అని కొత్త ఈ-మెయిల్‌లో రాశారు. ముంబై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 'మాకు 20 కోట్ల రూపాయలు ఇవ్వకుంటే చంపేస్తాం, భారతదేశంలోనే అత్యుత్తమ షూటర్లు మా వద్ద ఉన్నారు' అని అక్టోబర్ 27న మొదటి బెదిరింపు ఇమెయిల్ వచ్చింది. ఇమెయిల్‌ను స్వీకరించిన తర్వాత, ముఖేష్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ ఫిర్యాదు ఆధారంగా, ముంబైలోని గామ్‌దేవి పోలీసులు ఐపిసి సెక్షన్లు 387 మరియు 506 (2) కింద గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## మూడు వేల రూపాయలతో బాంబు తయారీ,
# కేరళ పేలుళ్ల ప్రధాన నిందితుడు వెల్లడి



కొచ్చి/న్యూఢిల్లీ: కేరళలో ఆదివారం జరిగిన ప్రార్థనా సమావేశంలో వరుస పేలుళ్ల కేసులో ప్రధాన నిందితుడు ఇంటర్నెట్ నుంచి బాంబు తయారీ నేర్చుకున్నట్లు పేర్కొన్నాడు. ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో నిపుణుడిగా చెప్పబడుతున్న 48 ఏళ్ల డొమినిక్ మార్టిన్, తాను బాంబులను తయారు చేయడానికి సుమారు 3,000 ఖర్చు చేశానని చెప్పాడు. మార్టిన్ కుటుంబం ఐదేళ్లుగా కొచ్చి సమీపంలో అద్దెకు ఉంటున్నారు. మార్టిన్ గల్ఫ్‌లో ఫోర్‌మెన్‌గా సంవత్సరాలు పనిచేశాడు - అక్కడ అతను ఎలక్ట్రానిక్ పరికరాన్ని కలపడం నేర్చుకున్నాడు. పేలుళ్లకు పాల్పడేందుకు అతడు రెండు నెలల క్రితం భారత్‌కు తిరిగొచ్చాడని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఐఇడిలు బాణాసంచా తయారీలో ఉపయోగించే తక్కువ గ్రేడ్ పేలుడు పదార్థాలతో తయారు చేసినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. యెహోవాసాక్షుల సమావేశంలో పాల్గొనేవారిని చంపే లక్ష్యంతో మార్టిన్ పేలుడు పదార్థాలను హాలులో ఉంచాడు. లొంగిపోయే ముందు, మార్టిన్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో వీడియో సందేశాన్ని కూడా పోస్ట్ చేశాడు. వీడియోలో, సంస్థ యొక్క బోధనలు "విద్రోహపూరితమైనవి" కాబట్టి తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ వ్యక్తి పేర్కొన్నాడు. సమాజం, ప్రజలకు, పిల్లలకు కూడా తప్పుడు విలువలను బోధిస్తున్నదని వీడియోలో చెప్పాడు. ఆదివారం కొచ్చి సమీపంలోని కలమసేరిలోని కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వరుస పేలుళ్లలో ఇద్దరు మహిళలు, 12 ఏళ్ల బాలిక మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు. యెహోవాసాక్షుల సమావేశానికి దాదాపు 2,000 మంది హాజరయ్యారు.

## మరాఠా రిజర్వేషన్ల ఉద్యమం హింసాత్మకం, నేడు అఖిలపక్ష సమావేశం




ముంబై: విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో మరాఠా కమ్యూనిటీకి రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌పై ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం అఖిల పక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. బుధవారం ఉదయం 10.30 గంటలకు సహ్యాద్రి గెస్ట్ హౌస్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నారు. పరిస్థితిపై చర్చించేందుకు గవనర్నర్ రమేష్ బైస్‌ను ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ కలుసుకున్నారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుపై ఉభయులు చర్చించినట్టు తెలిపారు. మరాఠా రిజర్వేషన్ పోరాట నేత మనోజ్ జారంగే అక్టోబర్ 25వ రెండవ దఫా నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించడంతో మరాఠా రిజర్వేషన్ ఆందోళనలు ఉధృతమయ్యాయి. పలు చోట్ల నిరసన ప్రదర్శనలు హింసాత్మక రూపుదాల్చడం, ఎమ్మెల్యేల ఇళ్లు, కార్యాలయాలపై దాడులు, బస్సుల ధ్వంసం వంటి ఘటనలు చేటుచేసుకున్నాయి. 30 డిపోల్లో బస్సులు రాకపోకలు నిలిచిపోగా, పుణె-బెంగళూరు హైవేను నిరసనకారులు దిగ్బంధించడంతో అధికారులు పాక్షికంగా రాకపోకలను పునరుద్ధరించారు. పలు ప్రాంతాల్లో సెక్షన్ 144 అమల్లోకి తెచ్చారు. బీడ్ జిల్లాలో ఆందోళనకారులపై 12 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 55 మందిని అరెస్టు చేశారు. 144 సెక్షన్ అమల్లోకి తెచ్చారు. ఇంటర్నెట్ సర్వీసులను నిలిపివేశారు. అదనపు పోలీసు బలగాలను మోహరించారు. ధారాశివ్ జిల్లాలోనూ కర్ఫ్యూ అమల్లోకి తెచ్చారు. ఛత్రపతి సంభాజీనగర్ జిల్లాలో బీజేపీ ఎమ్మెల్యే ప్రశాంత్ బాంబ్ ఇంటిని ధ్వంసం చేసిన వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మరోవైపు మరాఠా రిజర్వేషన్ డిమాండ్‌పై ధూలే-షోలాపూర్ హైవేను ఆందోళనకారులు దిగ్బంధించడంతో పోలీసులు ఆందోళనకారులను శాంతిపజేసి అక్కడి నుంచి పంపించివేశారు.

**ఎంపీ, ఎమ్మెల్యేల రాజీనామా**

మరాఠా రిజర్వేషన్ ఆందోళనకు మద్దతుగా ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన నాసిక్ ఎంపీ హేమంత్ గాడ్సే రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని షిండేకు పంపారు. దీనికి ముందు, షిండే వర్గం హింగోళి నియోజకవర్గం ఎంపీ హేమంత్ పాటిల్ తన రాజీనామాను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు పంపారు. మరాఠా రిజర్వేషన్ డిమాండ్‌కు మద్దతుగా బీడ్ జిల్లా గేవ్‌రాయి అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే లక్ష్మణ్ పవార్ రాజీనామా చేశారు. స్పీకర్ రాహుల్ నార్వేకర్‌కు ఆయన తన రాజీనామా లేఖను పంపారు. మరాఠా రిజర్వేషన్ డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉందని, ఇందుకు మద్దతుగా తాను రాజీనామా చేస్తున్నానని లక్ష్మణ్ పవార్ తన లేఖలో పేర్కొన్నారు.

**మరాఠా కమ్యూనిటీ హక్కులను పరిరక్షించాల్సిందే: ఉద్ధవ్**

మరాఠా కమ్యూనిటీ హక్కులను పరిరక్షించాల్సిందేనని శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ థాకరే ట్వీట్ చేశారు. సీఎం సోమవారంనాడు సమావేశం ఏర్పాటు చేస్తే ఇద్దరూ డిప్యూటీ సీఎంలు హాజరుకాలేదని తనకు తెలిసిందన్నారు. ఒకరు డెంగూతో బాధపడుతుండగా, మరో ఉప ముఖ్యమంత్రి రాయపూర్ ప్రచారంలో ఉన్నారని చెప్పారు. రాష్ట్ర ప్రజలు రోడ్లపైకి రావడం కంటే ఇతర రాష్ట్రాల్లో ప్రచారమే వీరికి ఎక్కువైందని విమర్శించారు. ఇలాంటి వ్యక్తులు సమాజానికి ఏం చేస్తారని నిలదీశారు. మనోజ్ జారంగేను తాను కలిసి ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కోరినట్టు ఉద్ధవ్ చెప్పారు. జారంగే వంటి వారియర్లు రాష్ట్రానికి, సమాజానికి ఎంతో అవసరమని అన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడుల్లో 8,525కి చేరిన మృతుల సంఖ్య

ఇజ్రాయెల్ దాడుల్లో పాలస్తీనియన్ల మరణాల సంఖ్య 8,525కి పెరిగిందని హమాస్ మంత్రిత్వ శాఖ మంగళవారం వెల్లడించింది. బాధితుల్లో 3,542 మంది చిన్నారులు, 2,187 మంది మహిళలు ఉన్నారని మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అష్రఫ్ అల్-ఖేద్రా ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఇంతలో, ఇజ్రాయెల్ వైమానిక దాడులతో 21,000 మందికిపైగా పాలస్తీనియన్లు గాయపడ్డారని పేర్కొంది. గాజాలోని అతిపెద్ద ఆసుపత్రి అయిన అల్-షిఫా మెడికల్ కాంప్లెక్స్‌లోని ఎలక్ట్రికల్ జనరేటర్లు, ఎన్‌క్లేవ్‌లోని ఉత్తర భాగంలోని ప్రధాన ఇండోనేషియా హాస్పిటల్‌లు రేపటి చివరిలో ఇంధనం అయిపోతున్నందున త్వరలో పనిచేయడం మానేస్తాయని ప్రకటించింది. ఇంధనం, మానవతా సామగ్రి, వైద్య సహాయం, క్షతగాత్రులను విదేశాలకు చికిత్స కోసం తరలించడానికి ఈజిప్ట్, గాజా స్ట్రిప్ మధ్య రాఫా క్రాసింగ్‌ను శాశ్వతంగా మరియు పూర్తిగా తెరవాలని ప్రతినిధి పిలుపునిచ్చారు.



**హమాస్ భూగర్భ సొరంగాలపై ఇజ్రాయెల్ దాడులు, పలువురి మృతి**

ఇజ్రాయెల్ దళాలు గాజాలో తమ గ్రౌండ్ ఆపరేషన్లలో అనేక మంది హమాస్ కార్యకర్తలను చంపి, వారి భూగర్భ సొరంగాలను లక్ష్యంగా చేసుకున్నాయని తాజాగా వెల్లడించాయి. ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం గాజాలో భూ కార్యకలాపాలను విస్తరించింది. ఇజ్రాయెల్‌లో 1,400 మందిని చంపిన హమాస్ యొక్క ఉగ్రదాడి తరువాత అక్టోబర్ 7న ప్రారంభమైన యుద్ధంలో ఎటువంటి కాల్పుల విరమణ లేదని పేర్కొంది. "చివరి రోజులో, గ్రౌండ్ ఆపరేషన్ల సమయంలో అనేక మంది హమాస్ ఉగ్రవాదులు నిర్మూలించబడ్డారు, ఐఎఎఫ్ తీవ్రవాద లక్ష్యాలు, మౌలిక సదుపాయాలపై దాడి చేసింది, ఐడిఎఫ్ పోరాట దళాలు ట్యాంక్ వ్యతిరేక క్షిపణుల పోస్ట్‌లు, రాకెట్ లాంచ్ పోస్ట్‌లు, భూగర్భ సొరంగాల్లోని ఉగ్రవాద సమ్మేళనాలు సహా సుమారు 300 లక్ష్యాలను ఛేదించాయి" అని పేర్కొంది. ఇజ్రాయెల్ ట్యాంకులు నిన్న గాజా సిటీ అంచులలోకి వెళ్లినట్లు కనిపించాయి, నివేదికలు సూచిస్తున్నాయి. గాజా నగరం యొక్క దక్షిణ అంచులలోని జైతున్ జిల్లాలోకి ట్యాంకులు ప్రవేశించాయని ఎఎఫ్‌పి ఒక సాక్షిని ఉదహరించింది. కాల్పుల విరమణ చేపట్టడమంటే హమాస్‌కు లొంగిపోవడమేనని బెంజిమన్ నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు. మిత్రదేశమైన అమెరికా కూడా కాల్పుల విరమణపై అభ్యంతరం వ్యక్తం చేసింది."కాల్పు విరమణ కోసం పిలుపులు ఇజ్రాయెల్ హమాస్‌కు లొంగిపోవాలని, ఉగ్రవాదానికి లొంగిపోవాలని... ఇది జరగదు" అని నెతన్యాహు ఒక విదేశీ బ్రీఫింగ్‌లో చెప్పారు. ఇజ్రాయెల్ "ఈ యుద్ధం గెలిచే వరకు పోరాడుతుందని" ప్రతిజ్ఞ చేశారు. అక్టోబర్ 7న, హమాస్ ఇజ్రాయెల్‌పై రాకెట్‌లను ప్రయోగించింది, కార్యకర్తలు ఇజ్రాయెల్ సరిహద్దు పట్టణాలలో విధ్వంసానికి పాల్పడ్డారు.

## నైజీరియాలో పడవ ప్రమాదం..
## 17 మంది మృతి, 70 మంది గల్లంతు

ఆఫ్రికా దేశం నైజీరియాలో పడవ మునిగిన ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. తారాబా రాష్ట్రంలోని అర్డో-కోలా జిల్లాలో ఈ ఘటన జరిగింది. నదిలో ప్రయాణిస్తున్న సమయంలో పడవ బోల్తా పడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో మరో 70 మంది గల్లంతయ్యారు. దేశంలోనే అతిపెద్ద నది అయిన బెన్యూలో ఈ పడవ ప్రయాణిస్తోంది. స్థానిక చేపల మార్కెట్ నుంచి వ్యాపారులతో తిరిగి వస్తోంది. ఈ క్రమంలోనే పడవ బోల్తా పడిందని అధికారులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో పడవలో 100 మందికి పైగా ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. అందులో 14 మందిని మత్స్యకారులు, స్థానికుల సాయంతో రక్షించినట్లు నైజీరియా జాతీయ అత్యవసర సేవల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇప్పటివరకు 17 మృతదేహాలను వెలికితీసినట్లు వెల్లడించింది. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు తారాబా గవర్నర్ అగ్బు కెఫాస్. నదీజలాలు సంపదకు వనరుగా ఉండాలని, మరణాలకు కాదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

పడవ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారని తారాబా పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం బెన్యూ నది ఉధృతంగా ప్రవహిస్తోందని తెలిపారు. ఫలితంగా సహాయక చర్యలు చేపట్టడానికి విఘాతం కలుగుతోందని వివరించారు. ప్రవాహం అధికంగా ఉన్న నేపథ్యంలో ఘటనాస్థలిలో మృతదేహాలు దొరుకుతాయన్న ఆశ కూడా లేదని వ్యాఖ్యానించారు.

## పాకిస్థాన్‌లో పోలీస్ స్టేషన్‌పై ఉగ్రవాదుల దాడి.. ఐదుగురు మృతి

పాకిస్థాన్‌లోని నైరుతి బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని ఉగ్రవాదుల జరిపిన కాల్పుల్లో నలుగురు కార్మికులు, ఒక పోలీసు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దేశంలోని తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన కార్మికులు నిద్రిస్తున్న సమయంలో ఉగ్రవాదులు ఒక కాంపౌండ్‌పై దాడి చేశారు. ఈ ఘటన తుర్బాత్ జిల్లాలోని నసీరాబాద్ ప్రాంతంలో జరిగిందని నసీరాబాద్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ నాదిర్ షా జిన్నువాతో తెలిపారు. ఈ దాడిలో ఒక కార్మికుడు గాయపడ్డాడని, చేతికి బుల్లెట్ గాయం కావడంతో అతని పరిస్థితి నిలకడగా ఉందని అధికారి తెలిపారు. జిల్లాలో ఈ నెలలో కూలీలను లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం ఇది రెండోసారి. అంతకుముందు అక్టోబర్ 14న, టర్బత్‌లోని ఒక కాంపౌండ్‌లో గుర్తు తెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు కూలీలు మరణించగా, మరొకరు గాయపడ్డారు.

మంగళవారం జరిగిన ఘటనతో ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీల వివిధ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రతను పెంచామని పోలీసు అధికారి తెలిపారు. బలూచిస్థాన్ ముఖ్యమంత్రి అలీ మర్దాన్ దోమ్కీ దాడిని ఖండించారు, నిందితులను చక్కల మీదకు తీసుకురావాలని పోలీసులను ఆదేశించారు.

# దుబాయ్‌లో రామ్ లీలా ప్రదర్శన



దుబాయ్‌లో అద్భుతమైన రామ్ లీలా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. చంద్రశేఖర్ భాటియా అధ్యక్షతన గ్లోబల్ ఇండియన్ ఫెస్టివల్ ఆర్గనైజేషన్ దుబాయ్‌లో ఏర్పాటు చేశారు. దుబాయ్‌లోని భారతీయ ప్రవాసులను, ముఖ్యంగా దుబాయ్‌లో జన్మించిన యువ తరాన్ని సాధారణంగా సెలవు దినాల్లో మాత్ర మే సందర్శించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని భాటియా ఉద్ఘాటించారు.

ఈ సాంస్కృతిక వేడుక ద్వారా, ఈవెం ట్ వారి వారసత్వం, మూలాలతో వారి సంబంధా లను మరింత పరిచయం చేయడానికి ప్రయత్నించింది. దుబా య్ ప్రభుత్వం, దాని సాంస్కృతిక సంస్థ ద్వారా, ఈ ప్రయత్నాన్ని హృదయ పూర్వకంగా ఆమోదించింది. ఎమిరేట్‌లో నివసిస్తున్న 192జాతీ యుల మధ్య సాంస్కృతిక మార్పిడిని ప్రోత్స హించడానికి దాని అంకితభావాన్ని పునరుద్ఘాటించింది.

ఎమిరేట్‌లో నివసిస్తున్న హిందూ ప్రజల్ని ఆకర్షించింది, నగరం యొక్క విభిన్న ప్రకృతి దృశ్యానికి శక్తివంతమైన సాంస్కృతిని జోడించింది. ఈ గ్రాండ్-స్కేల్ ఈవెంట్‌లో 35మంది కళా కారులతో కూడిన బృందం పాల్గొన్నారు. వీరిలో ముగ్గురు భారతీయులు, మరో 32 మంది కళాకారులు దుబాయ్ వాసులు పాల్గొన్నారు. దుబాయ్‌లోని ఎమిరేట్స్ థియేటర్ ఈ సాంస్కృతిక మహోత్సవం వేదికగా నిలిచింది. ఈ రామ్ లీలాకు ప్రాణం పోసిన కళాకారులందరూ వివిధ వృత్తిపరమైన నేపథ్యాలు, పరిశ్రమల నుండి వచ్చిన భారతీయ ప్రవాసులు, దుబాయ్‌లో నివసిస్తున్నారు.

# వీసా లేకుండానే థాయ్‌లండ్‌కు భారతీయులు



బ్యాంకాక్: శ్రీలంక తర్వాత, భారతీయులు ఇప్పుడు నవంబర్ 1 నుండి మే 2024 వరకు ఎటువంటి వీసా నిర్బంధం లేకుండా థాయ్ లాండ్‌లోకి ప్రవేశించ వచ్చు. థాయిలాండ్ అధికారి ప్రకారం, వీసా రహిత ప్రవేశం నేటి నుండి ఆరు నెలల పాటు భారతదేశం, తైవాన్ రెండింటికీ చెల్లుబాటు అవుతుంది. కరోనావైరస్ మహమ్మారి, ప్రాణాంతక వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి దేశాలు విధించిన లాక్డౌన్ కారణంగా ప్రతికూలంగా ప్రభావితమైన వాటిలో ప్రయాణ పరిశ్రమ కూడా ఉంది అనే వాస్తవం మధ్య తాజా చర్య ఆగ్నేయాసియా దేశానికి కీలకమైనది. ముఖ్యంగా, థాయిలాండ్ భారతీయులు, ముఖ్యంగా యువ తరంలో అత్యధికంగా ప్రయాణించే గమ్యస్థానాలలో ఒకటి. వాస్తవానికి, ఈ సంవత్సరం మొదటి పది నెలల్లో భారతదేశం బ్యాంకాక్ యొక్క నాల్గవ అతిపెద్ద పర్యాటక మార్కెట్‌గా ఉంది. అధికారిక అంచనాల ప్రకారం, మలేషియా, చైనా మరియు దక్షిణ కొరియా తర్వాత సుమారు 1.2 మిలియన్ల మంది పర్యాటకులు వస్తారు.

గత నెల ప్రారంభంలో, థాయ్‌లాండ్ చైనా పర్యాటకులకు వీసాలను కూడా రద్దు చేసింది. ఒక దశాబ్దం క్రితం చైనా థాయ్‌లాండ్‌కు పర్యాటకుల ప్రధాన వనరుగా మారింది, 2019లో దాదాపు 11 మిలియన్ల మంది సందర్శకులు ఉన్నారు, కరోనావైరస్ మహమ్మారి పర్యాటక మార్కెట్‌ను నాశనం చేయడానికి ముందు సంవత్సరం వచ్చిన వారిలో 27.6% మంది ఉన్నారు. కఠినమైన వీసా నిబంధనల కారణంగా ఈ సంవత్సరం చైనా పర్యాటకుల సంఖ్య 5 మిలియన్ల ప్రారంభ లక్ష్యాన్ని చేరుకోలేకపోతుందనే ఆందోళనల కారణంగా ప్రభుత్వం ఈ చర్యను ప్రతిపాదించింది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో దాదాపు 1.4 మిలియన్ల మంది చైనీస్ పర్యాటకులు వచ్చినట్లు థాయిలాండ్ టూరిజం అథారిటీ నివేదించింది.